Estd. 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రు. | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | ,, | 14-00 |
| 3 నెలలకు | ,, | 7-00 |
| విడిశాపీ | 7 | నయాపైసలు |
| ఆదివారం సంచిక | 10 | ,, |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101936

న్యూ సిలబస్ ఇంగ్లీష్ రీడర్
బుక్ నం. 3 (6వ తరగతి) వెల: రు. 1-00
రచయిత: శ్రీ ఎస్. ఉదయలింగరావు, M. A. LT.
(ప్రభుత్వంవారి నూతన సిలబస్ ఎ.పి. గజెటు డి 20-2-64 అనుసరించి)
—: ప బ్లి ష ర్సు :—
దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్స్
వెంకటేశ్వర బుక్ డిపో
సికింద్రాబాద్ - హైదరాబాద్ - వరంగల్

సంపుటి 17 సంచిక 245 • హైదరాబాదు 29—7—1964 బుధవారం • 6 పేజీలు 7 పైసలు

# రాష్ట్రప్రజల సేవకై శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి పునః ప్రతిజ్ఞ

నాగార్జునకొండవద్ద 26వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మధ్యాదాయవర్గ విశ్రాంతి గృహానికి, నాగార్జునసాగర్ వద్ద ఏర్‌కండిషండ్ టూరిస్టు విశ్రాంతికి శంకుస్థాపనోత్సవము జరిగినప్పటి చిత్రాలు.

## 56వ జన్మదిన అభినందనసభలో దీక్షాధారణ

### స్వర్గీయ ఆంధ్రకేసరికి కైమోడ్పులు

హైదరాబాద్, జులై 28

రాష్ట్రప్రజల సేవకై ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు తన 56వ జన్మదినం సందర్భంగా పునః ప్రతిజ్ఞ గైకొంటూ తనను అభినందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు- నగర కాంగ్రెసు కమిటీ ఈ సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి తనకు ప్రజాసేవా రంగంలో అవకాశం కల్పించిన స్వర్గీయ టంగుటూరి ప్రకాశానికి కైమోడ్పులు ఘటించారు.

యావద్దేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ముందంజవేసి సర్వతోముఖ ప్రగతి సాధించడానికి కృషి చేయడమే నా లక్ష్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సాయంత్రం ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన అభినందనసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ గర్వదాయకమైన స్థానం పొందాలంటే అన్ని విభాగాలూ తన కృషికి ప్రజాబలం అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవ్యక్తి ఏమీ చేయజాలడంటూ ఆయన యావద్రాష్ట్ర సహకారాన్ని ఆశించారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అభినందనలందజేస్తూ రాష్ట్రాభివృద్ధికామంత్రిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్రాదాయాన్ని పెంచించారన్నారు ముఖ్యమంత్రిగా ఆయన అఖిల భారత స్థాయిలో తన పాత్రను నిర్వహిస్తారని ఆయన ఆశించారు. సభాపతి శ్రీ బి. సుబ్బారెడ్డి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉజ్వల భవిష్యత్తును ఆశించారు.

హోంమంత్రి మీర్ హ్మదలీఖాన్ మాట్లాడుతూ హైదరాబాదు నగర పౌరులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంసనీయమయిన సేవ చేశారనీ ఆయన నిరుద్యోగుల సహాయార్థ పథకానికి 10 లక్షలు కేటాయించారనీ అన్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి ఆయన నిజమయిన రాజనీతివేత్త అని ప్రశంసించారు.

శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి శ్రీ కమల్ ప్రసాద్ కమల్ అభినందన కవితలు చదివారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ స్వాగతమీయగా శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ ధన్యవాదాలర్పించారు.

నేడు శ్రీ బ్రహ్మానందరెడ్డి గృహంలో కూడా పలువురు ఆయనను కలిసి జన్మదిన శుభాభినందనలందజేశారు. గుజరాత్ గవర్నరు మెహిదీ నవాజ్ జంగ్ ఆయనను కలిశారు- రాష్ట్ర మంత్రులు, అధికారులు, శాసనసభ్యులు పలువురాయనకు పువ్వు గుచ్చాలు అందించారు- సాయంత్రం అభినందన సభలో 5గి సంస్థల వారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి పుష్పోపహారాలిచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తన నివాస గృహ నిబ్బందికి యితర ముఖ్యులకు విందుచేశారు.

## ఆహార విధానానికి ఐదేళ్ళ పథకం

### ఉండాలని శ్రీమన్నారాయణ సూచన

బొంబాయి, జులై 28

ఒక దీర్ఘకాల పథకం-కనీసం ఒక ఐదేళ్ళ పథకమైనా - అనుసరించబడక పోవడమే భారత ప్రభుత్వ ఆహార విధానంలోని ప్రధానమైన లోపమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ నేడన్నారు.

పంటలు బాగా పండినప్పుడు ఫరవా లేదులే అని గుండె నిబ్బరంతో వ్యవహరించడం, సరిగా వర్షాలులేని రోజుల్లో ఆందోళన చెందడం మనకలవాటైందని ఆయన విమర్శించారు. మహారాష్ట్ర వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ నేడు శ్రీమన్నారాయణ భిక్షిల్లవలసిన పనిలేదుగాని మొత్తంమీద వచ్చే కొన్ని నెలలలోనూ దేశంలో రకరకాల ఇబ్బందులు ఎదుర్కొవలసి రాగలదని హెచ్చరించారు. దేశంలో రసాయన ఎరువుల ఉత్పత్తి తగ్గడంవల్ల కూడా వ్యవసాయోత్పత్తి తగ్గిందని ఆయన అభిప్రాయపడ్డారు.

ధరల్ని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారస్తులపట్ల గట్టి కట్టడితో వ్యవహరించాలని ఆయన కోరారు.

## దక్షిణ మండలంలో ధాన్యాల ధరలు ఆగస్టు 1నాటికి నిర్ణయం

### జనవరి నుండి ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ పని ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 28

ఆగస్టు 1 నాటికి దక్షిణాది మండలానికి ఆహారధాన్యాల ధరల స్వయాధీనాన్ని ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ఇతర ప్రాంతాలకు తరువాత ప్రకటించ బడుతుంది.

ఆహారధాన్యాల ధరలు సక్రమంగా ఉండడంలేనందున ధరలను నిర్ణయించడం అనివార్యంగా అవసరమైనదని కేంద్రాహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

గోధుమ, మరియు బియ్యం విషయాల్లో వాణిజ్యాన్ని చేపట్టడానికి యావత్ భారతదేశానికిగాను దీర్ఘకాలిక చర్యగా ఆహారధాన్యాల వాణిజ్య కార్పొరేషన్ ఏర్పాటుచేయబడుతుందని ఆయన అన్నారు. దేశమంతటా అది శాఖలను కూడా తెరువ వచ్చని చెప్పారు.

ఆనవరిలో ప్రారంభంకానున్న వచ్చే కోతకాలమునుండి ఈ కార్పొరేషన్ పని ప్రారంభించగలుగుతుందని, అది వ్యాపార పద్ధతులపై నిర్వహించబడుతుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ప్రకటించబడిన ధరలకు ఉత్పత్తిదారులనుండి ఈ కార్పొరేషన్ భారీ ఎత్తున ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందనీ, ప్రకటించిన టోకు ధరలకు అవసరమైనప్పుడల్లా టోకు వర్తకులనుండి నిల్వలను సేకరిస్తుందనీ ఆయన వివరించారు.

కంపెనీ చట్టంక్రింద ఈ కార్పొరేషన్ నమోదు కావలసి ఉంది. అతర్ రాష్ట్రీయ రవాణా పైనా ఈ కార్పొరేషన్‌కు సర్వాధికారం ఉంటుంది. తొలి దశలలో వ్యాపారస్థుల మాదిరిగానే సహకార సంఘాలను ఏజెంట్లుగా పని చేయవలసినదిగా కోరడం జరగవచ్చని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వ్యాపారస్థులు అక్రమంగా ధాన్యాన్ని నిల్వల చేయడం, ఎక్కువధరలు రాగలవన్న ఆశతో ఉత్పత్తిదార్లు కూడా నిల్వలకు పూనుకోవడంవల్ల ఈ పరిస్థితి తలఎత్తినట్లు మంత్రి ప్రస్తావించారు.

పాడిక రేపనిగ్ పద్ధతిని అవసరమైతే పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయడం, ద్వారా చౌకధరల దుకాణాలకు పంపిణీ చేయడం వంటిస్వల్పకాల చర్యలు గైకొనవున్నట్లు ఆయన తెలిపారు.

### మెంఢార్ వద్ద బైంబాంబు

జమ్మూ, జులై 28

పూంచ్ విభాగంలో యుద్ధవిరమణ రేఖకు సమీపములోగల మెంఢార్ వద్ద పాకిస్తానీ గూఢచారులు పెట్టిన బైంబాంబు ఒకటి కనుగొనబడింది. ఈ బాంబు 20పౌన్సులున్నది. ఒక వస్త్రంలో కట్టబడినది. ఈ బాంబు పట్టివేత సందర్భంగా ఎట్టిఅరెస్టులు జరుగలేదు.

## మహారాష్ట్ర మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం ఓటుమి

బొంబాయి, జులై 28

మహారాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గంపై ప్రతిపక్షాలు తెచ్చిన అవిశ్వాస తీర్మానం నేడు పెద్ద మెజార్టీతో మహారాష్ట్ర శాసన సభలో తోసిపుచ్చబడింది.

తొలుత అవిశ్వాస తీర్మానం నోటి ఓటుతో తోసివేయబడింది. దానిపై ప్రతిపక్షాల వారు ఓటింగ్‌కోరారు. ఓట్లు గైకొనగా ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా 182, అనుకూలముగా 82 ఓట్లు లభించాయి.

మహారాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు బలం 213 స్థానాలుకాగా ప్రతిపక్షాలబలం 51.

మహారాష్ట్రలో ఆహారధాన్యాల ధరల పరిస్థితిపట్ల ప్రభుత్వ అసామర్థ్యాన్ని విమర్శిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని 9మంది ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించారు.

అవిశ్వాసతీర్మానంపై రెండు దినాలపాటు 12 గంటల సమయం చర్చకు వెచ్చించబడింది. 14మంది ప్రతిపక్షాలవారు 10మంది కాంగ్రెసువారు చర్చలో పాల్గొన్నారు.

## రష్యా-పశ్చిమజర్మనీ అగ్రనాయక చర్చలు

బాన్, జులై 28

రష్యా-పశ్చిమజర్మనీల అగ్రనాయక చర్చలకు రష్యా ప్రధాని కృశ్చేవ్, పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ లుడ్విగ్ ఎర్‌హార్డుకు సంసిద్ధతను వెల్లడించినట్లు తెలుస్తున్నది. కృశ్చేవ్ అల్లుడు నేడొకసమావేశంలో ఎర్‌హార్డుతో కృశ్చేవ్ ఉద్దేశాన్ని తెలియజేరచగా ఎర్‌హార్డుకూడా చర్చలకు తన సంసిద్ధతను వెల్లడించాడట. ఈ చర్చలు పరిమితాంశాలకు చెందినవి కాబోనని కూడా తెలుపబడింది.

## దక్షిణ వియత్‌నామ్ విమానాల పాశవిక చర్యలు

సాయిగాన్, జులై 29

ఆంగ్‌పించ్ ప్రాంతంలోని పెక్కు గ్రామాలపయి పసుపు పచ్చని విషపు పొడిని దక్షిణ వియత్‌నామ్ విమానాలు చల్లాయని కాంబోడియా ప్రభుత్వం ఆక్షేపణ తెలిపింది.

ఈ విషపుపొడి ప్రభావానికి గురై 76మందిచనిపోయారు. చాలాపశువులు మరణించాయి. కాంబోడియా పౌరులపై దక్షిణవియత్నాంవిమానాలు ఇట్టి పాశవికచర్యలకు దిగడాన్ని కాంబోడియా ప్రభుత్వం విమర్శించింది. సమితి భద్రతా మండలికి జెనీవా సమావేశపు సహాధ్యక్ష రాజ్యాలగు బ్రిటన్ రష్యాలకు మరియు యునైటెడ్ స్టేట్సుకు కాంబోడియా ప్రభుత్వం ఈ సమాచారాన్ని తెలిపింది దక్షిణ వియత్‌నామ్ విమానాలు ఈ పసుపు పచ్చ పొడిని జూన్ 8 నుండి 20వ తేదీ మధ్య మరియు జూన్ 20 నుండి 21 తేదీ మధ్య మరియు జులై 9 మరియు 17 మళ్ళీ 23వ తేదీలందు చల్లినవి.

## కోయలీవద్ద పెట్రో కెమికల్ పరిశ్రమ

### పెట్టుబడి 105 కోట్లకు పెరుగనున్నట్లు వెల్లడి

అహ్మదాబాద్, జులై 28

గుజరాత్‌లోని కోయలీ నూనెశుద్ధి కర్మాగారం సమీపాన యేర్పాటయ్యే పెట్రో కెమికల్ పరిశ్రమ పెట్టుబడి మొత్తంమునుపటి అంచనాల ప్రకారం 75 కోట్లుకాక ఇప్పుడు 105 కోట్లకు పెరుగుతున్నట్లు నూనె సహజ వాయువుల కమిషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఆర్. నాయక్ నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ తెలిపారు.

ఈ పెట్రో కెమికల్ పరిశ్రమ అంచెల వారీగా తయారవుతుందనీ తొలిదశ 1 66లోను మొత్తం పరిశ్రమ 1968నాటికి సిద్ధం కాగలదనీ శ్రీ నాయక్ అన్నారు- ప్లానింగ్‌కమిషన్ అధ్యయన సంఘం కావించిన మార్పులవల్ల ఈ పెట్రో కెమికల్ పరిశ్రమ పెట్టుబడి పెచ్చుతున్నట్లు ఆయన వివరించారు.

## భద్రతా సంఘానికి పాకిస్తాన్ మొరపత్రం

న్యూయార్క్, జులై 28

భారత సైనికులు యుద్ధ విరమణ రేఖను దాటివచ్చి నిరాయుధ పాకిస్తానీలిన్నిచంపడం, ఎత్తుకుపోవడం సాగిస్తూ అనేక ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లారోపిస్తూ పాకిస్తాన్ ప్రధాన ప్రతినిధి డా॥ వి ఏ హందానీ ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘానికి ఒక పత్రం అందచేశాడు. ఈ పత్రం నేడు భద్రతా మండలి సభ్యరాజ్యాలన్నిటికీ పంపబడింది. అసలుకు గత 73 గంటలనుండి తీవ్ర వర్షపాతం యుద్ధవిరమణ రేఖ వెంబడి ఉన్నప్పటికీ జాబ్ ప్రాంతములో పాక్ కాల్పులు సాగుతూనే ఉన్నట్లు జమ్మూనుండి వార్తలు వస్తున్నాయి జులై 28 రాత్రి ఇటువంటి కాల్పులవల్ల ఒక గ్రామస్థుడు మరణించాడు.

## ప్రభుత్వానికే ధాన్యం అమ్మాలని శాసనం

### అప్పుడుగాని దాచిఉంచిన నిల్వలు బైటికి రావని శ్రీ టి. టి. కె. సూచన

మద్రాసు, జులై 28

ఒక్క ప్రభుత్వానికి తప్ప మరెవ్వరికీ ధాన్యాన్ని రైతులు అమ్మరాదని చట్టరీత్యా నిర్బంధం పెడితే తప్ప దేశంలో మరుగున ఉన్న ధాన్యపు నిల్వలన్నీ బయటకురావు అని కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచించారు.

ఢిల్లీనుండి నేడిక్కడకు చేరిన శ్రీ టి-టి- కె- విలేఖరులతో ముచ్చటిస్తూ దేశంలో ధాన్యాన్ని దాచి ఉంచుతున్నందువల్లనే ధరలు పెరుగుతున్నట్లు తాను విశ్వసిస్తున్నానన్నారు. కిందటేడు పరిధాన్యం 31 మిలియన్ టన్నులు పండింది ఈయేడు 35న్నర మిలియన్ టన్నుల రాలుబడింది అయినా మార్కెటుకు చేరిన ధాన్యం క్రిందటేటికన్న తక్కువగా ఉంది, మరి మిగిలిన ధాన్యమేమైనట్లని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వపు లెక్కలుతప్పు అనవచ్చు. అయితే ఆపొరబాటులెక్క క్రిందటేటికి కూడా వర్తిస్తుందికదా అని ఆయన అన్నారు, ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టాలని కాకపోయినా కనుమూసి తెరిచేలోగా లక్షలార్జిద్దామన్న దురాశతో దేశంలో ధాన్యాన్ని దాచిపెట్టే తత్వం పెరిగినట్లాయన పేర్కొన్నారు.

మరోప్రశ్నకు జవాబిస్తూ పనాటికైనా ఇండియా-పాకిస్తానులు స్నేహముగామనకతప్పదనీఅందుకెట్టి చర్యలు తీసుకోవాలోపాక్ అధ్యక్షుడు, భారత ప్రధానీ చర్చించుకొని తేల్చుకోవాలనీ శ్రీ టి-టి-కె- అన్నారు.

ఆయన దక్షిణాదిని వారంరోజులు గడుపుతారు.

## వరంగల్ జిల్లాలో క్షామ పరిస్థితి

వరంగల్, జులై 28

వరంగల్ పట్టణంలో మరొక 30 చౌకధర దుకాణాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది. దుకాణాల సంఖ్య యిప్పుడు 90 కు పెరిగింది. ఈ విషయం జిల్లా కలక్టర్ శ్రీ యమ్ ఏ. హకీమ్ నేడిక్కడ వెల్లడించారు.

ఏయే ప్రాంతాలలో యెన్ని దుకాణాలు ప్రారంభించాలనే విషయం అక్కడి జనసంఖ్య ప్రజల అవసరాలను దృష్టిలో పెటుకొని పరిశీలించడము జరుగుతున్నదనికూడా కలక్టర్ తెలియజేశారు.

వర్షాభావం వల్ల జిల్లాలో అనేక చెరువులకు ఇంకా నీరు రాలేదు. యీ సంవత్సరం వ్యవసాయంపూర్తిగా దెబ్బతినే ప్రమాదం కనుపిస్తున్నది.

మరోక వారం 15 రోజులువర్షాలు లేకుంటే పరిస్థితి మరీ విషమించే అవకాశాలు కనుపిస్తున్నాయి.

మొలుగు, పర్కాల్, నర్సంపేట్, పర్కాల్, జనగామ వరంగల్ తాలూకాల్లో నీటి ఎద్దడి తీవ్రంగాఉన్నది.

## ప్రభుత్వంతో నేరుగా నాగవిద్రోహుల చర్చ

### ఒక ముసాయిదా ఒప్పందం అంగీకరింప బడినట్లు వర్తమానం

కోహిమా, జులై 28

నాగరాష్ట్రంలో అన్ని రకాల శత్రుచర్యల్ని విరమించి నాగవిప్లవకారులు నేరుగా సంప్రదింపులకు పూనుకొనేదుకు అనువయిన ఒక ముసాయిదా పత్రం విషయమై నాగ విద్రోహ ముఖ్యులకు- కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి మధ్య అంగీకారం లభించింది.

నాగరాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడీ సమాచారం అందజేస్తూ ఈ యుద్ధవిరమణ ఒప్పందంలోని కొన్ని అంశాలపై ఇంకా కొంత చర్చ జరుగాల్సి ఉందన్నారు.

ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశమయి చర్చలు జరిపేందుకు నాగ విప్లవకారుల నాయకుల్ని కోహిమాకు తేవడానికి శాంతిసాధక సంఘం ప్రయత్నిస్తున్నది. ఇంతవరకూ ప్రభుత్వానికీ-వారికీ మధ్య పత్రాలద్వారా మధ్యవర్తుల ద్వారానే సంప్రదింపులు సాగాయి.

సుదీర్ఘ చర్చలు ప్రారంభించాడు. లాస్‌లోలో అస్థిమిత పరిస్థితి అరాచక స్థితివల్ల మనకు స్నేహరాజ్యాలు కాని వాటి సేవయోజనం చేకూరగలదని బట్లరు రష్యా నాయకులకు వివరించాడని తెలుస్తున్నది. జెనీవా సమావేశ సహాధ్యక్షపదవి వదలుకొనే ధోరణి చూపవలదనికూడా బట్లరు కోరాడట.

లాస్ వ్యవహారంపై కొత్త ప్రతిపాదనలు కొన్నింటిని రష్యా కు బట్లరు అందజేయనున్నాడు. 'రష్యా లాస్ నిమిత్తం మరో జెనీవాసమావేశం జరపాలనికోరుతూ అందుకు ఒప్పుకోకుంటే సహాధ్యక్షపదవి వదులుకుంటేట్లు బెదిరింపు సూచించింది )

కాంగో, మధ్యప్రాచ్యమందు ఐక్యరాజ్యసమితి శాంతిపోషణ వ్యయాన్ని భరించడంలో తనపాలు ఇవ్వడానికి రష్యా ఇప్పటికీ నిరాకరిస్తున్నది. సమితి ఉన్నతకార్యదర్శి ఉథాంట్‌తో ఈవిషయాలు రేపుచర్చకు రాగలవట. ఉథాంట్ ఈ రాత్రి మాస్కోకు వచ్చాడు.

## బ్రిటన్ నుండి 13.3 కోట్ల ఋణం

### మరో 20 మిలియన్ పౌన్ల ఋణానికి కూడా త్వరలో ఒప్పందం: సర్ పాల్ గోరెబూత్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 28

భారత సహాయతారాజ్యాల మండలి గత మే 28న వాషింగ్టన్‌లో సమావేశమైనప్పుడు బ్రిటిష్ ప్రభుత్వం ఇవ్వజూపిన 30 మిలియన్ పౌన్ల అదనపు సహాయంలో భాగముగా పదిమిలియన్ పౌనులు (13.3 కోట్లు) అందజేసే ఒప్పందముపై నేడు బ్రిటన్ - భారతదేశాలు సంతకాలు చేశాయి.

మూడో పంచవర్ష ప్రణాళిక విదేశీ ద్రవ్యావసరాలనిమిత్తం బ్రిటన్ ఇచ్చే 30 మిలియన్ పౌన్ల ఋణము ఈ సంవత్సరంలో తీసుకోవాల్సిఉంది.

నేడు ఒప్పందముపై కేంద్రార్థిక శాఖ అదనపు కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్, బ్రిటిష్ హైకమీషనరు సర్ పాల్ గోరెబూత్‌లు సంతకాలు చేశారు.

ఈ ఋణం ప్రత్యేకించి ఏ ప్రాజెక్టుకూ సంబంధించినదికాదు. ఏ విధంగానైనా ప్రభుత్వం ఈ ఋణాన్ని అవసరదిగుమతులకై వినియోగించుకోవచ్చు. ఈ ఋణంతోకలుపుకొని ఇప్పటికి బ్రిటన్ భారత తృతీయ ప్రణాళిక నిమిత్తం 180 కోట్లు ఇచ్చినట్లయింది.

మిగిలిన 20 మిలియన్ల పౌన్ల ఋణానికికూడా త్వరలోనే ఒప్పందం కుదుర్చుకోవడానికి అడగలదని నేడు బ్రిటిష్ హైకమీషనర్ తెలిపాడు. భారత ప్రభుత్వావసరాల పట్ల బ్రిటన్ సానుభూతి కలిగిఉన్నదనీ అందుకే ఈ సంవత్సరం కూడా ఋణాన్ని ఏఅవసరానికైనా వినియోగించుకొనే అవకాశాన్ని కల్పించజూస్తున్నదని సర్ పాల్ గోరెబూత్ పేర్కొన్నాడు.

శ్రీ గోవిందన్ నాయర్ కృతజ్ఞతలందజేస్తూ సహాయ ప్రకటన జరిగిన రెండు రోజుల్లోనే ఋణం అందజేయబడుతున్నదనీ ఏ పథకం కోసమూ ప్రత్యేకించనందున ఈ ఋణముతో భారత దేశపు దిగుమతి దారులు అనేకులు బ్రిటిష్ సప్లయి దారులతో పరిచయానికి రాగలుగుతారనీ అన్నారు

.....

### లావోస్‌పై బట్లర్-కృశ్చేవ్-గ్రోమికో చర్చలు

మాస్కో, జులై 28

లావోస్‌లో శాంతి పోషణకార్యముతో బ్రిటన్‌తోకలిసి వ్యవహరించడము కొనసాగించాల్సిందిగా బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆర్. ఎ బట్లరునేడు రష్యా ప్రభుత్వానికి గట్టి విజ్ఞప్తి కావించాడు.

మాస్కోలో ఐదురినా మకాంపై బట్లరు ఈ మధ్యాహ్నము ఇక్కడికి వచ్చాడు. నేడాతడు క్రెమ్లిన్‌లో రష్యాప్రధాని కృశ్చేవ్‌ను విదేశాంగమంత్రి గ్రోమికోను కలిసి

(ఈ సమాచారం 3వ పేజీ తరువాత)

3వ వారం!
వెంకట రమణా వారి:
బాలనాగమ్మ
(కొత్త ప్రింటు తెలుగు)
కా॥ ఎన్. టి. రామారావు, అంజలి, ఎస్. వి. రంగారావు, రేలంగి, రాజసులోచన,
దర్శకత్వం:
వేదాంతం రాఘవయ్య
సంగీతం: టి. వి. రాజు
రాజేశ్వర్-సికింద్రాబాద్
ప్రతిరోజు: 2-00, 6-00, 9-30.
—ఎ. ఎస్. ఎన్. ఎ. పి. రిలీజ్.

నేటి రాత్రి
కొత్త ప్రింటు
సిటిజెన్స్ ఫిలిమ్స్:
గంగాజమ్నా
(టెక్నికలర్)
దర్శకత్వం: నితిన్ బోస్
సంగీతం: నౌషాద్
కా॥ దిలీప్ కుమార్, వైజయంతిమాల నాసిర్ ఖాన్, అన్వర్ హుసేన్.
నౌరంగ్
పర్‌కండిషన్డు, హైద్రాబాద్
ఆటలు: 8-15, 6-30, 9-30
—సంగీత్ ఫిలిమ్స్ రిలీజ్

నేటి రాత్రి
బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:
భీష్మ (తెలుగు)
నిర్మాత, దర్శకుడు:
బి. ఎ. సుబ్బారావు.
సంగీతం:
ఎస్. రాజేశ్వరరావు
కా: ఎన్.టి.రామారావు, అంజలీదేవి, గుమ్మడి, రేలంగి, జి. వరలక్ష్మి
అలంకార్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30
—పూర్ణా రిలీజ్.

4 వ సంయుక్త వారం!
AVM PRODUCTIONS
పూజా-కె-ఫూల్
కా: అశోక్ కుమార్, మాలాసిన్హా.
రాయల్ నటరాజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-30.
తీరందాజ్ మోహన్
గుల్బర్గా ఔరంగాబాద్
-మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్

నేటి రాత్రి
విక్రమ్ ప్రొడక్షన్స్:
తెనాలి రామకృష్ణ
కా: నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, భానుమతి, జమున
నిర్మాత, దర్శకత్వం:
బి. ఎస్. రంగ.
రీగల్-హైద్రాబాద్
ఆటలు: 6-00, 9-30
—నవయుగ.

నేటి రాత్రి
శ్రీ సారథి స్టూడియో వారి:
కలసి ఉంటే కలదు సుఖం
కా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి.
దర్శకత్వం: చాణక్య
కమల్-హైద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30
—నవయుగ



చాంద్రమాన క్రోధి సం॥ ఆషాఢ బ॥ పంచమి రా 11-57 ఉ భా పూర్తి
వ వ 8-33 మొ॥ 5-10 వరకు
(శ లివాహన శకము: 7-5-1886)
29-7-1964 బుధవారం

# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

29 జులై 1964
బుధ వారము


## నాగార్జున సాగరం: కేంద్ర ప్రభుత్వ వైఖరి

—×—

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ మగుచున్న విజయపురిలో అధునాతనమైన సౌకర్యాలతో నిర్మించుటకు నిశ్చయించిన "విజయవిహార్" అనే యాత్రిక విశ్రాంతి గృహానికి శంకుస్థాపన జరుపుచు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించుచున్న "సహాయ నిరాకరణ వైఖరి" ని నిరసించుచు మాట్లాడినారు. నూట నలుబదికోట్ల రూపాయల వ్యయముతో నిర్మింపబడుచున్న భారీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేవలము ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే సంబంధించినదనియు అందుచేత యీ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సాధక బాధకాలన్నిటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే భరించవలెననియు కేంద్ర ప్రభుత్వము ఇంకను అనుకొనుచున్నదని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు తమ ప్రసంగములో తెలిపినారు. విజయపురి ప్రాంతములో "విజయ విహార్" యాత్రిక విశ్రాంతి గృహానికి శంకుస్థాపన జరిపిన సందర్భమున మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ వైఖరిని గూర్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు చేసిన విమర్శకు తగిన ఆధారము కనుపించుచున్నది.

నాగార్జున సాగరు ప్రాజెక్టు నిర్మాణము కొరకు కేటాయించబడిన పదమూడు కోట్ల రూపాయల అదనపు సహాయము ఇంతవరకు మనకు లభ్యము కాలేదు; యీ పదమూడు కోట్ల రూపాయల అదనపు సహాయానికి ఇంతవరకు అనుమతి లభించనందుకు మన రాష్ట్ర ప్రభుత్వము ఆందోళన చెందుతున్నదని గూడ ముఖ్యమంత్రి గారు ప్రకటించినారు. నిజానికి యిది రాష్ట్ర ప్రభుత్వము ఆందోళన పడవలసిన విషయమే; యీపదమూడు కోట్ల అదనపు సహాయము సమయానికి లభించనందు వలన నిర్మాణ కార్యక్రమాలకు విఘ్నము కలిగి తత్ఫలితముగా పర్యవసనమన్న నష్టము సామాన్యమైనది కాదు. కేంద్రప్రభుత్వము యీ పదమూడు కోట్ల రూపాయల అదనపు సహాయానికి అనుమతి నివ్వడంలో చేయుచున్న ఆలస్యము వలన నూటపది చదరపు మైళ్ళ వైశాల్యము కలిగిన నాగార్జున సాగరు ప్రాజెక్టు రిజర్వాయరులోని నీటిని వినియోగించుకొనడానికి వీలులేకపోతున్నది; యిందువలన కలుగగల నష్టము సామాన్యమైనది కాదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు వ్యాఖ్యానించినట్లు కేంద్ర ప్రభుత్వము ఇంతటి జాతీయ నష్టాన్ని గమనించక పోవడము విచారకరము.

నాగార్జున సాగరు ప్రాజెక్టు ఫలితాలను ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అనుభవించదని, యీ ప్రాజెక్టువలన సమస్త దేశానికి శాశ్వతమైన ప్రయోజనాలు చేకూరగలవని, అందుచేత నాగార్జునసాగరు ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించవలసినదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజలు కేంద్ర ప్రభుత్వమును చాలరోజుల నుండి అభ్యర్థించుట జరుగుచున్నది. కాని కేంద్ర ప్రభుత్వము మన కోరికను అంగీకరించడములేదు; ఇందుకు గల కారణాలేమిటో మనకు తెలియదు. ఈ ఒక్క విషయములోనే గాక మరికొన్ని విషయాలలో గూడ మన రాష్ట్రముపట్ల ఇటువంటి వైఖరిని అవలంబించడము కేంద్ర ప్రభుత్వానికి అలవాటై పోయినది; యే సందర్భములో గూడ కారణాలేమిటో మనకు కేంద్ర ప్రభుత్వము వివరించి చెప్పదు. జాతీయ ప్రాజెక్టు కుండవలసిన లక్షణాలన్ని నాగార్జున సాగరు ప్రాజెక్టు కున్నవి. ప్రాజెక్టునిర్మాణము పూర్తియైన పిమ్మట ముప్పది లక్షల యెకరాల భూమి సుక్షేత్రముగా సాగుకాగలదు. ముప్పది లక్షల యెకరాల భూమిని సాగు చేయుటవలన ఆహార ధాన్యాలు పుష్కలముగా పండగలవు. ఇందువలన సమస్త దేశానికి ఆహారసమస్య చాలవరకు తీరిపోగలదు. ఆహార సమస్య యెంత తీవ్రమైనదో, అందువలన ఎటువంటి తీవ్రమయిన పరిణామాలు కలుగగలవో ప్రస్తుత మన దేశ పరిస్థితి వలన తెలియుచున్నది. ఈ పరిస్థితిని దృష్టియందుంచుకొనినప్పుడు ఆహార సమస్యను పరిష్కరించగల పథకాలకు తగు సహాయాన్ని సకాలములో అందించడము వివేకవంతమైన చర్యయని స్పష్టము కాగలదు. కేంద్ర ప్రభుత్వము తన వింత వైఖరిని మార్చుకొని నాగార్జున సాగరు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమయిన సహాయాన్ని వెంటనే అందించగలదని ఆశించుచున్నాము.

## ఆగస్టు 3వ తేదీన మేయర్ శ్రీ గుప్త పదవీ విరమణ

అఖిలభారత మున్సిపల్ కార్పొరేటర్ల సమావేశం
జులై 31 న ప్రారంభం

హైదరాబాద్, జులై 28

అఖిలభారత మున్సిపల్ కార్పొరేటర్ల వాలుగవ వార్షిక సమావేశం ఈనెల 31వ తేదీన పబ్లికుగార్డెన్స్ జూబ్లీహాలులో ప్రారంభము కానున్నది. రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టాభిసీతారామయ్య ప్రారంభోత్సవం చేస్తారు. రెండవరోజునాడు సమావేశంఉదయం 10-30 గంటలకు ప్రారంభమై దినమంతా కొనసాగుతుంది. ఆగస్టు 3వ తేదీనాడు గ్రామీణ పునరావాస ద్వితీయ సంఘ సామూహిక చర్చలు జరిగి ఆ మర్నాడు కూడా కొనసాగుతాయి.

నాల్గవ తేదీ సాయంత్రం ఈ సమావేశాలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతినిధులు నాగార్జునసాగర్ సందర్శించేందుకై వెళ్తారు.

జులై 30వ తేదీననే మేయర్ల కార్యవర్గ సమావేశం జరుగుతుంది. ఈసమావేశానంతరం మేయర్ వార్షిక వ్రతికాగోష్ఠి జరుగుతుంది. శ్రీ బనారసిలాల్ గుప్త మేయర్ పదవి నుండి 3వ తేదీనాడు విరమించుకుంటారు.

## "అమెరికా నీగ్రో-పౌరహక్కులు"

గోష్ఠి ఏర్పాటు

హైదరాబాద్, జులై 28

అమెరికా నీగ్రో మరియు పౌరహక్కులు అనునంశముపై నగరములోని అమెరికా సాంస్కృతిక కేంద్రములో ఈనెల 31వ తేదీన ఆగస్టునెల 1వ తేదీన సాయంత్రం 6-30 గంటలకు గోష్ఠి జరుగుతుంది.

రెవెరెండ్ విలియంస్లోవిన్ కపిన్ జూనియరు, డాక్టర్ వి. శేషాచారి ప్రసంగిస్తారు. కల్చరల్ సెంటర్ డైరెక్టరు శ్రీ డొనాల్డుయిమాగ్యూగ్ అధ్యక్షత వహిస్తారు.

## గౌరవప్రద జీవనంపట్ల బందిపోటుదొంగలతహతహ

"నవప్రభాత్" సంపాదకుడు సంజయ్‌కుమార్
27రోజుల సాహసోపేత అనుభవాలు

హైదరాబాద్, జులై 28

న్యాయ చట్టాలను ప్రభుత్వం సడలించే పక్షములో గ్వాలియర్ రాష్ట్రములో బందిపోటు దొంగతనాల ప్రమాదాలను నివారించగలగ వచ్చని "నవప్రభాత్" పత్రిక సంపాదకుడు శ్రీ సంజయ కుమార్ "డైలీమిలాప్" పత్రికా కార్యాలయములో ఏర్పాటు చేసిన ఇష్టాగోష్ఠి సమావేశములో మాట్లాడుతూ చెప్పడించారు.

బందిపోటు దొంగలు తనను ఎలా అపహరించి, 27 రోజులపాటు ఒక లోయలో ఎలా ఉంచినదీ, శ్రీ సంజయ కుమార్ వర్ణించారు. హైదరాబాదు నగరాన్ని శ్రీ కుమార్ సందర్శించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సమావేశం ఏర్పాటు చేయబడినది.

1968 ఏప్రిల్‌లో బందిపోటు దొంగల్ని పట్టుకోవడానికి వెళ్ళిన పోలీసు బృందముతోపాటు తాను వెళ్ళానని, అక్కడ ఒకపోట పోలీసు బృందమునుండి విడిపోయి దట్టమైన అడవిలోనికి ప్రవేశించడము. పేరు మోసిన బందిపోటు గజదొంగ "ఫరాంగి"ని చూశానని శ్రీ కుమార్ తెలిపారు. తనవద్ద ఉండిన కెమరాతో "ఫరాంగి" ఫొటో తీసినట్టు కుమార్ చెప్పారు. ఆపైన "ఫరాంగి" అడవిలో నిరీ పారిపోయాడు.

1968 మే 6వ తేదీన ఒక ప్రభుత్వ బస్సులో బద్వారికి వెళ్తూండగా అధునాతనమైన గనులు కలిగి ఉండిన బందిపోటు దొంగలు ఆ బస్సును ఆపి, ఆయన్ని అపహరించుకుని వెళ్ళారు. ఒక లోయలోనికి తీసుకెళ్ళి అక్కడే ఉంచారు. అక్కడ చాలా ఇబ్బందికి గురి పెట్టారు. మూడు రోజుల తరువాత "షరంగి" ముందు ఆయన్ని ప్రవేశ పెట్టారు. శ్రీ కుమార్ పోలీసులకు చెందిన వ్యక్తియేమో తెలుసుకోగోరాడు ఫరంగి. శ్రీ కుమార్ ఆ విషయాన్ని ఖండించారు. తాను వార్తాపత్రిక విలేకరిని మాత్రమేనని కుమార్ ఫరంగికి చెప్పారు. ఆ సమావేశానంతరము ఆయనపట్ల చెడ్డగా ప్రవర్తించలేదు. తాను పోలీసులకు సంబంధించిన వ్యక్తి కాదని తెలుసుకున్న తర్వాత వాళ్ళ వైఖరిలోమార్పు రాగా మర్యాదగా ప్రవర్తించారు.

గ్వాలియర్ రాష్ట్రంలోని బందిపోటు దొంగల జనాభా అంతటికీ నాయకుడు "ఖర్గా"అనుఅతడనీ అతని పూర్వపు పేరు జగత్‌సింగు అనీ కుమార్ చెప్పాడు. దాదాపు రెండువేల మంది బందిపోటు దొంగలు అక్కడ ఉన్నారనీ, వాళ్ళు తమ భార్యల్ని, పిల్లల్ని అక్కడ లోయలో ఉంచారనీ. పట్టణాల్లోనే నివసించడానికి అనుమతించారనీ కుమార్ వివరించారు.

### పుట్లీ తల్లితో సమావేశం

బందిపోటు దొంగల నాయకుడు పుట్లీని పోలీసులు హతమార్చిన తరువాత, పుట్లీకి సంబంధించిన కొన్ని వివరాలు తెలుసుకోవడానికిగాను అతని తల్లి అయిన అస్గర్ బేగమ్‌ను కలుసుకొనడానికి శ్రీ కుమారు వెళ్ళినప్పుడు, అక్కడ పుట్లీ సోదరి మల్కాను కుమారు చూశాడు.

ఇప్పుడు ఆవిడ బందిపోటుదొంగల నాయకురాలుగా ఉంటూ, బందిపోటు దొంగతనాల్లో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. ఆమె పొడుగుపాటి చుడిదారుకుర్తాను, శరీరంచుట్టూ బట్టనూ ధరించింది. 1968 మే 30వ తేదీన ఫరంగిని చూడడానికి ఆమె ఆలోయకు వచ్చినది. ఆమె తిరిగి వస్తూ ఉండగా, శ్రీ కుమారు ఆమెను కల్సుకొని, తాను పత్రికా రచయితనని, ఆమె తల్లి అస్గరు బేగమ్‌ను కల్సుకున్నప్పుడు మల్కా కూడా అక్కడ ఉండిన విషయాన్ని ఆమెకు వివరించాడు. మాల్కా అతడిని గుర్తుపట్టినది. ఆవిషయాన్ని ఫరంగికి ఆమె తెలియజేసినది కూడా. 1968జూన్ 2వ తేదీన ఆయన కళ్ళకు గంతలుకట్టి నగరానికి తీసుకవచ్చి వదలిపెట్టారు.

సాధారణంగా ప్రజలను బందిపోటు దొంగలు ఇబ్బంది పెట్టరనీ, కేవలము పోలీసులను బాధలకు గురి చేస్తారనీ, అర్థుత్తెర బాలలకు విద్యాబుద్ధులు చెప్పించడానికిగాను కావలసినడబ్బును బందిపోటు దొంగలు ఉదారంగా చెల్లిస్తారనికూడా శ్రీ కుమార్ తెలియజేశారు.

బందిపోటు దొంగలుకూడా తమ ప్రస్తుత పద్ధతులవల్ల, వృత్తివల్ల విసిగెత్తిపోయారనీ, న్యాయ చట్టాన్ని ప్రభుత్వము సడలించే పక్షములో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించడానికి అభిలషిస్తున్నారనీ కుమార్ అన్నారు. బందిపోటు దొంగలపద్ధతులనుక ఆయుధాలు ఉన్నవనీ ఎటువంటి ప్రమాదాన్నైనా ఎదుర్కొని, సురక్షితముగా బయటపడగలరని ఆయన చెప్పారు.

## మద్రాస్ రాష్ట్రానికి 64-65 ప్రణాళికా వ్యయం

మద్రాస్, జులై 28

1964-65 సంవత్సరానికి మద్రాస్ రాష్ట్రానికై రు. 68.15 కోట్ల వ్యయాన్ని ప్రణాళికావధకాలకుగాను ప్లానింగు కమిషన్ ధృవీకరించింది.

మద్రాస్ రాష్ట్ర శాసనసభలో పరిశ్రమలమంత్రి ఆర్. వెంకటామన్ ముఖ్యమంత్రిప్రకటన ఈసమాచారాన్ని వెల్లడిచేశారు. రాష్ట్ర ప్రభుత్వము 1964-65 సంవత్సరానికై రు.76.16 కోట్ల వ్యయానికి సిఫారసుచేసిందని అన్నారు.

## పాక్ సైనికుల యుద్ధవిరమణ ఉల్లంఘనలు మరికొన్ని

కాశ్మీరీయుల్ని ఇండియా అణచిపెడుతున్నట్లు
కామన్వెల్తురాజ్యాలు గ్రహించాయని
అయూబ్ క్లెయిం

జమ్మూ, జులై 28

వాషేరాకు ఆగ్నేయంగా నాల్గు మైళ్ళదూరానగల సరిహద్దు ప్రాంతములో పాకిస్తానీదళాలు సాయుధులై భారతగస్తీదళంమీద కాల్పులుజరిపిన సంఘటనలో జులై 24 సాయంత్రము మనవారు తిరిగి జవాబివ్వగా ఇరువురు పాకిస్తానీ సైనికులు ఒక రాజాకారూ మరణించారు. చీనాబ్‌రంగంలోకూడా పాక్ కాల్పులు సాగాయి కాని నష్టమేమీ జరుగలేదు. ఈఉల్లంఘనలు సమితి పరిశీలకుల దృష్టికితేబడ్డాయి.

కామన్వెల్తుదేశాలు ముఖ్యముగా ఆఫ్రికాదేశాలు కాశ్మీర్ ప్రజల్ని ఇండియా అణచిఉంచుతున్నదనీ పాకిస్తాన్ వాదన సమంజసమనీ గుర్తించినట్లు పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు రావల్పిండిజిల్లా ముస్లింలీగు అభినందనసభలో క్లెయిం చేశాడు. తొలిసారిగా కామన్వెల్తు చర్చల్లో కాశ్మీర్ సమస్యను ప్రతిపాదించినందుకు అయూబ్‌ఖాన్‌ను అభినందిస్తూ సమావేశముజరిగింది.

## ఆగస్టు 10న పి.సి.సి. కొత్త అధ్యక్షునకు పదవి అప్పగింత

హైదరాబాద్, జులై 28

లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పి.సి.సి. అధ్యక్షుపదవీ బాధ్యతలను నూతనముగా ఎన్నికకానున్న అధ్యక్షునికి ఆగస్టు 11వ తేదీన అప్పగించగలరని తెలుస్తున్నది. నూతన అధ్యక్షుని ఎన్నిక ఆగస్టు 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగనున్నది. పి.సి.సి. కార్యవర్గం ఆగస్టు 9న సమావేశం కానున్నది. శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాశ్మీరులో ప్లబిసైట్ ఆవశ్యకమట

జమ్మూకాశ్మీరుప్లబిసైట్ ఫ్రంట్ ప్రకటన

శ్రీనగరు, జులై 28

కాశ్మీరు భవిష్యత్తు నిర్ణయానికై ప్లబిసైట్‌ను జరిపించడమే ఏకైక ప్రజాస్వామిక మార్గమని జమ్మూ కాశ్మీరు ప్లబిసైట్ ఫ్రంట్ ఒక విధాన ప్రకటనలో తెలిపింది. సాయుధఘర్షణకు మారు ఇట్టి విధానాన్ని అనుసరించడమే ప్రయోజనకరమని ఈ ఫ్రంట్ అభిప్రాయపడుతున్నది

కాశ్మీరు సమస్య పరిష్కారమువల్ల ఇండియా-పాకిస్తాన్‌ల మధ్యగల ఉద్రిక్తత తగ్గగలదని గూడా ఈ ఫ్రంట్ అభిప్రాయపడింది

## ఉధాంట్ మాస్కో ప్రయాణం

కలకత్తా, జులై 28

మాస్కోకు వెళ్లుతూ నేటి ఉదయం కొద్దిసేపు సమితి ప్రధాన కార్యదర్శి ఉధాంట్ డమ్ డమ్ విమానాశ్రయములో ఆగారు.

వీరు రేపు మాస్కోలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌ను కలుస్తారు.

## వాన్కానర్‌లో ఘర్షణ

నల్గురికి గాయాలు

రాజ్‌కోట్, జులై 28

ఇక్కడికి 80 కిలోమీటర్లదూరంలో వాన్కానర్ పట్టణంలో ఇరువర్గాలు పోట్లాడుకొనడంవల్ల నల్గురు గాయపడినారు. వీరిలో ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఈసందర్భంలో పోలీసులు నల్గురిని అరెస్టు చేశారు.

## మత్స్య పారిశ్రామికుల సహకార సంఘం కొత్త పథకాలు

హైదరాబాద్, జులై 28

హైదరాబాదు కేంద్ర మత్స్య కార్మిక సహకార సంఘంవారు మత్స్యభోజన కేంద్రాన్ని చేపల వలతయారుచేసే కేంద్రాన్ని, చేపలనుండి కొవ్వుతీసి నిలువచేసే కేంద్రాన్ని నెలకొల్పాలనే పథకాన్ని పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

రాష్ట్రంలో 48.788 సభ్యులతో 1962-63 సంవత్సరంలో 3,21,357 రూపాయలమూలధనంతో 431మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలు పని చేశాయి.

## భారతకార్మిక మహాసభ రెండురోజుల సమావేశాలు

నేడే కేంద్ర కార్మికమంత్రి అధ్యక్షతన ప్రారంభం

బెంగ్లూర్, జులై 28

భారత కార్మికమహాసభ 22వ సమావేశం రేపు ఇక్కడ ప్రారంభమవుతుంది. దీనిలోఐదుఅంశాలకార్యక్రమం చర్చింపబడుతుంది. ఇందు ప్రధానమైనది వేతనంలో పొదుపును అనుసరించే స్కీమును నేపట్టడం కేంద్రకార్మిక మంత్రి శ్రీసంజీవయ్య రెండురోజుల పాటుజరిగే ఈసమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఈఎజెండాలో బోనస్‌కమిషన్ రిపోర్టుధరల పెరుగుదలలాంటి అంశాలు చేర్చబడలేదు. ఐ.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు జి. రామానుజం ఈ ఎజెండా అవాస్తవికంగాఉన్నదని విమర్శించారు.

## సర్వేశాఖ లెస్టు ఫలితాలు

హైదరాబాద్, జులై 28

ఆంధ్రప్రదేశ్ పబ్లికు సర్వీసు కమీషన్ 1964 జూన్‌లో నిర్వహించిన ఫీల్డుసర్వేయర్ల లెస్టులో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు దిగువ పేర్కొనబడినవి:-

రిజిస్టరు నెంబర్లు-: 221 551 2196.

## డిపార్టుమెంటల్ లెస్టు ఫలితాలు

హైదరాబాద్, జులై 28

ఆంధ్రప్రదేశ్ పబ్లికు సర్వీసు కమీషన్ 1964 జూన్‌లో నిర్వహించిన హిందూ దేవాదాయ, ధర్మాదాయ (ఎడ్మిన్)శాఖ లెస్టులో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు దిగువ పేర్కొనబడినవి-:

రిజిస్టరు నెంబర్లు-: 4[illegible]4 495 496 1806 2485.

## బి. యస్. మహాదేవసింగ్‌కు సంవత్సరం కఠిన శిక్ష - రు. 1000 జరిమానా

హైదరాబాదు, జులై 28

కార్మిక నాయకుడు మహాదేవసింగ్‌కు ఒకసంవత్సరం కఠిన కారాగారవాస శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా, జరిమానా చెల్లించలేని పక్షంలో మరొక మూడు నెలల శిక్షవిధిస్తూ నగర ఆరవ మేజిస్ట్రేటు శ్రీ బి. రామనారాయణ రెడ్డి నిన్న తీర్పు చెప్పారు.

చార్మినార్ సిగరెట్ కార్మాగార కార్మిక సంఘ మాజీ ప్రధాన కార్యదర్శి మహాదేవసింగ్ కార్మికులుజాతీయ రక్షణ నిధికి విరాళాలుగా యిచ్చిన 18,209 రూపాయల విషయములో విశ్వాస ఘాతుకంగా వ్యవహరించిన నేరస్తుడనిన్యాయమూర్తి తమతీర్పులో అభిప్రాయపడ్డారు.

ఉనసుదోహంతో కోర్టు ఆవరణ క్రిక్కిరిసి పోయింది. తీర్పు వినేందుకు కార్మికులు, ఇతరులు అసంఖ్యాకంగా కోర్టుకు వచ్చారు.

### ప్రాసిక్యూషన్ కథనం

ప్రాసిక్యూషన్ కథనం ఈవిధంగా ఉంది: దీపావళి సెలవురోజు పనిచేసిన రోజు వచ్చిన ఆదాయాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళముగా ఇవ్వాలని కార్మిక సంఘంవారు నవంబర్ 25, 1932 న తీర్మానించి, నవంబర్ 27 న పండుగనాడు పని చేసి ఆనాడు పూర్తి జీతపు సెలవు ఇవ్వడము వలన కార్మికులు తాము రోజు పొందే వేతనానికి రెండు రెట్లు సంపాదించి ఆమొత్తము జాతీయ రక్షణ నిధికి విరాళముగా ఇచ్చారు. మొత్తం 28,282.89 రూపాయలు; [నెలసరి వేతనాల వారి నుండి 9,608, రోజు కూలివారి నుండి 18,209/- కార్మిక పాఠశాల విద్యార్థులు నిబ్బందినుండి వసూలైన 200/- సెలవు భాతీలలో పని చేసేవారు ఇచ్చినవి 265.64 తాత్కాలిక కార్మికులు 5 25].

కార్మికసంఘ కార్యవర్గం 1960లో ఆమోదించిన తీర్మాన ప్రకారం కార్యదర్శి శ్రీ మహాదేవ్ సింగ్ ఆర్థిక వ్యవహారాలు చూస్తున్నారు.

ఈ మొత్తానికి చెక్కును 1963 డిసెంబర్ 12వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి మహాదేవసింగ్ సమర్పించారు ఆ తరువాత అదే నెల 20 వ తేదీన చెక్ క్యాష్ చేయబడింది.

కార్మికులనుండి వసూలుచేసిన యీ మొత్తం కార్మిక సంఘం ఖాతాలో బ్యాంకులో జమ కట్టబడలేదనీ అంతేకాక రోజు వేతనం కార్మికుల నుండి వసూలైన 18,209 రూపాయలు కూడా బ్యాంకులో జమకట్టబడలేదనీ ఈమొత్తం యజమానులనుండి వసూలు చేసి కార్మికులు మహాదేవసింగ్‌కుఇచ్చారని ఆరోపించబడింది.

ఈ రూపాయలు కోశాధిపతికిఇచ్చానని మహాదే. సింగ్ అన్నారు. సంఘ అధ్యక్షుడు నిర్వాహక కార్యదర్శి, కోశాధిపతి తదితరులు మహాదేవసింగే 1960 నుండి ఆర్థిక వ్యవహారాలు చూస్తున్నారనితమతమవాఙ్మూలంలో పేర్కొన్నారు.

సాక్ష్యాన్ని ఇతర పరిస్థితులను బట్టి చూస్తే నిందితుడనిపేర్కొనబడేవ్యక్తే బ్యాంకులో డబ్బు జమకడుతున్నట్టు విశ్వాసం కలుగుతున్నదని న్యాయమూర్తి తమ తీర్పులో అభిప్రాయపడినారు.

ప్రాసిక్యూషన్ తమ ఆరోపణను ఋజువు చేసుకొనగలగడమేకాక నిందితుని వాదన అవాస్తవమని కూడా నమ్మించగలిగినదని న్యాయమూర్తి అన్నారు.

## ధరల పెరుగుదల తీవ్ర అరిష్టం: రాష్ట్రపతి ఆందోళన

న్యూఢిల్లీ, జులై 28

ఆహార ధాన్యాల ధరల పెరుగుదల "తీవ్రమైన ముప్పు" అని రాష్ట్రపతి రాధాకృష్ణన్ వర్ణించారు. సంఘటితశక్తులకుస్వాగతం చెప్పినపక్షములో మన స్వయంపోషణాలలోని క్లిష్ట పరిస్థితి తొలగి సమానపంపిణీ జరగడానికి పాధ్యమవుతుందనీ ఆయన చెప్పారు.

"శాత్రవము జంతి" అన్న నాలుగు రోజుల సదస్సుకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తూ ఆహారపరిస్థితినిగూర్చి ప్రస్తావించారు.

వివిధరంగాల్లోనూ, మరియు శాస్త్రీయ సాంకేతిక రంగాల్లోనూ దేశం అభ్యున్నతిని సాధించినప్పటికీ, ఆహారధాన్యాల ధరల పెరుగుదల తీవ్రమైన ముప్పును మన ఎదుర్కొంటున్నామనీ చెపుతూ, అసాంఘికశక్తులకు స్వస్తి చెప్పినచో క్లిష్ట పరిస్థితి తొలగగలదని, అది మనం సాధించవచ్చని రాష్ట్రపతి ప్రస్తావించారు.

ఆహారోత్పత్తి పెంచింపు క్రమపంపిణీ అవసరమనీ, ఆయన చెప్పారు.

సామ్యవాద ఆర్థికవ్యవస్థ గురించి మాట్లాడినప్పుడు ప్రతివ్యక్తికీ ప్రధానమంటుందనీ, ప్రతివ్యక్తికి ఏదో లక్ష్యముంటుందనీ. దానిని సాధించడానికి మనం సహకరించాలనీ, దానికోసం మనమిప్పుడు ప్రయత్నించవలసివుందని రాష్ట్రపతి అన్నారు తిండి, బట్ట, విద్య, వసతివంటి కనీసావసరాలు కల్పించనిచో అది సాధించజాలమనీ, మన దేశసువదలను సమీకరించుకోవాలని ఆయన అన్నారు.

## లేఖావళి

### నగరంలోని మరుగుదొడ్ల హీనస్థితి: మున్సిపాల్టీ అశ్రద్ధ

ఆర్యా!

జంటనగరాలలో పబ్లికు మరుగుదొడ్లు ఎన్నో ఉన్నాయి. ప్రతి మరుగుదొడ్డీ అధ్వాన్నముగా, అపరిశుభ్రంగా ఉన్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ పబ్లికు మరుగుదొడ్ల శుభ్రతకు పాకీవాళ్ళను నియమించింది, కాని పాకీవాళ్లు మరుగుదొడ్లను సక్రమంగా శుభ్రం చేయడం లేదు.

మరుగుదొడ్ల గోడల మలమూత్రములతో నిండిపోయి అట్టలుగట్టి మితిమీరిన దుర్గంధముతో ఉటున్నా పాకీవాళ్లు పట్టించుకోవడం లేదు. కనీసం ఫినాయిల్ నీరు కూడా చల్లరు ఫినాయిల్ నీళ్లు ఎందుకు చల్లరని పాకీవాళ్ళని అడిగితే, మాకు మునిసిపల్ కార్పొరేషన్ ఫినాయిలు ఇవ్వడం లేదంటారు పాయఖానాలలో ఈగలు, దోమలు మితిమీరిపోవటం, ఆయా చుట్టుప్రక్కలఇండ్లలోకి ప్రవేశించటం జరుగుతున్నది.

మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు నగరంలోని మరుగుదొడ్లు ఎంత వరకు శుభ్రంగా ఉన్నదీ ఎలా తెలుస్తుంది? పాయఖానాల శుభ్రతకు పాకీవాళ్ళని నియమించామనే భావనతో ఉంటారు. కాని అధికార్లు ఈ దొడ్ల పరిస్థితిని ఒక్కసారి పరిశీలిస్తే తెలుస్తుంది. రోడ్లు శుభ్రం చేసే వాళ్ళమీద మేనేజర్సు ఎలా ఉంటారో అట్లాగే ఈ దొడ్లను పరిశీలించే నిమిత్తం పరిశీలకులను నియమించటం అవసరం. మరుగుదొడ్ల పరిశుభ్రతకు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. పబ్లికు దొడ్ల శుభ్రతకు మునిసిపల్ కార్పొరేషన్ వారు తగుశ్రద్ధ తీసుకోనట్లయితే, ముందు కలరా, మశూచి మొదలగు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదముంది. జంటనగరాలలో పబ్లికుదొడ్లు అన్నీ దుర్గంధముతో నిండి ఉన్నాయి. అసలే వానాకాలం ఈగల బెడద ఎక్కువ. పబ్లికు దొడ్ల అపరిశుభ్రత వల్ల కలరా మొదలగు అంటువ్యాధులు కొద్ది మందికి సోకినను వందలమంది నశించే అవకాశం ఉంది. కాబట్టి దొడ్ల తత్వర పారిశుద్ధ్యం అవసరం.

ఇట్లు
వాగిచర్ల హరినారాయణరావు,
సుల్తాన్‌బజారు.

### మంగల్‌హాట్ పోలీసు దౌర్జన్యాలు

ఆర్యా!

మంగల్ హాట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ - ఇన్‌స్పెక్టరు (క్రైమ్) షేక్ అలీ (ఇద్దరు కానిస్టేబుల్స్‌తో సహా అంజయ్య, మస్తాన్) మే నందొమ్మిదవ తేదీన నావద్దకువచ్చి ఏ కారణము తెలుపకుండానే నన్ను అరెస్టు చేసినారు నాపై ఏ నేరము మోపబడినదో నాకే తెలియదు. అంతేకాకుండా నాలుగురోజులు నన్ను స్టేషన్‌లో ఉంచి, వివిధ హింసలకు గురిచేసి విడిచిపెట్టినారు. 

## విశ్వవిద్యాలయ ప్రసారాలు

సంయుక్త సలహా మండలి సమావేశం

హైదరాబాదు, జులై 28

ఈనెల 25వ తేదీన హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో జరిగిన విశ్వవిద్యాలయ ప్రసారాల సంయుక్త సలహా మండలి సమావేశములో విశ్వవిద్యాలయ పాఠ్యక్రమం ప్రాతిపదికపై సాధారణ విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన కార్యక్రమాలను విశ్వవిద్యాలయ రేడియో ప్రసార కార్యక్రమాలలో చేర్చాలని నిర్ణయించబడింది. దేశంలో ఇంకా అత్యవసర పరిస్థితి ఉండడము దృష్ట్యా విశ్వవిద్యాలయ విద్యలో జాతీయవిద్యార్థి సైనికశిక్షణ ప్రాధాన్యము గుర్తించబడింది. జాతీయ విద్యార్థిసైనికదళ సభ్యులతో జరిగే ఇంటర్వ్యూలలో వారికి రక్షణశాఖలో కల ఉద్యోగావకాశాలను గురించి వివరించే కార్యక్రమాలకు ప్రాధాన్యము ఇవ్వబడింది.

భవిష్యత్కార్యక్రమాలను గురించి చర్చించే నిమిత్తము ఆకాశవాణి ప్రతినిధి కళాశాలలకు పంపవలసిన అవసరము ఉన్నదని ఈమండలి అభిప్రాయపడ్డది. ఇందుకు సంబంధించిన సూచనకు మండలి ఆమోదం లభించింది. ఈ కార్యక్రమాలను విద్యార్థులు వినడానికి ఆసక్తి కలిగించే నిమిత్తం ఏయే కార్యక్రమాలు ఎప్పుడు ప్రసారము అవుతాయో ముందుగా తెలియచేస్తూ ఉండాలని కూడా ఈ మండలి అభిప్రాయపడ్డది.

ఆంధ్రవిశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి విశ్వవిద్యాలయ ప్రసారాలలో చేర్చే నిమిత్తం కొన్ని ప్రసంగాలను, కార్యక్రమాలను ఆయా విశ్వవిద్యాలయాలకు వెళ్ళి రికార్డుచేసుకొని రావడము గురించి ప్రస్తావిస్తూ ఇది మంచి పద్ధతి అని ప్రశంసించారు ఆయా విషయాలపై విద్యార్థులు రేడియో ప్రసంగ పాఠాలను స్వయంగా తయారు చేసుకోడానికి అవకాశం కల్పించాలని కూడా ఆయన అన్నారు.

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రము డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ మండలిలో సభ్యులయిన శ్రీ కె. వి. గోపాలస్వామి డాక్టరు ఎస్.వి. సుబ్బారావు, డా॥ శ్రీదేవి ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాకపోకలు

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ఆగస్టు 1వ తేదీన విమానములో హైదరాబాదు నుంచి మద్రాసుకు వెళ్తారు. తర్వాత గూడూరు వెళ్తారు. మర్నాడు అచ్చట గనులను తనిఖీ చేసి మద్రాసు చేరుకుంటారు. ఆగస్టు 5వ తేదీన ఆయన విమానంలో బొంబాయికి వెళుతుచేరుతారు. ఆగస్టు 7వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

సహకార శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి ఆగస్టు 29వ తేదీన కారులో విజయవాడకు వెళుతుచేరుతారు. మర్నాడు మచిలీపట్నం సందర్శిస్తారు. తిరిగి వీరు 31వ తేదీన రాజధానికి చేరుకుంటారు.

హోంశాఖామంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ జూలై 30వ తేదీన కారులో హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వెళ్తారు. మర్నాడు గుంటూరు వెళ్ళి ఆగస్టు మొదటి తేదీన రాజధానికి చేరుకుంటారు.

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి జూలై 31వ తేదీన కారులో హైదరాబాదు నుంచి ఆమనగల్ వెళ్తారు. అచ్చట హరిజన హాస్టలుకు ప్రారంభోత్సవము చేస్తారు. బహిరంగసభలో ఉపన్యసిస్తారు. తర్వాత వెల్దండ, జూపల్లి, కల్వకుర్తి లనుసందర్శించిఆగస్టుమొదటి తేదీన రాజధానికి తిరిగివస్తారు.

# కాశ్మీర్ విషయం అబ్దుల్లాతో చర్చించలేదు

## కాశ్మీర్ రాష్ట్రంలో ప్రశాంతవాతావరణం నిర్వహించబడుతున్నట్లుసర్దార్ స్వర్ణసింగ్ తెలివిడి

శ్రీనగర్, జులై 28

జమ్మూ కాశ్మీర్‌లోని అన్ని రాజకీయ పక్షాలవారు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను,దృక్పథాలనూ ప్రకటించుకొనే పరిస్థితిఉన్నదనీ వ్యతిరేకులు కూడా ఎవరి సమావేశాలూ భగ్నం చేసే అల్లరివాతావరణం తొలగించబడిందనీ భారతవిదేశాంగమంత్రిసర్దార్ స్వర్ణసింగ్ ఇక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూఅన్నారు.

తాను కాశ్మీర్ ప్రధాని సాదిఖ్‌తోను ఇతర మంత్రులతోను చర్చించానని సయ్యద్‌మీర్ ఖాసిం రెవెన్యూ మంత్రి పదవివదలుకోడం సంతోషకరమైన విషయమనీ ప్రజాసేవకై పార్టీలో కృషిచేయడానికిగాను పదవులు కూడా వదులుకొనే చైతన్యం కనిపిస్తూనేఉందనిసర్దార్ స్వర్ణసింగ్ అన్నారు. బక్షీ గులాంమహ్మద్ సాదిఖ్ ప్రభుత్వానికి పూర్తి మద్దతును ప్రకటించినందుకు కూడా ఆయన హర్షం తెలిపారు.

గత రెండురోజుల్లోనూ తాను షేకబ్దుల్లాతో కాశ్మీరు సమస్యను గురించి చర్చించలేదని విదేశాంగమంత్రి సర్దారు స్వర్ణసింగ్ అన్నారు. కాశ్మీరు విషయములో షేకబ్దుల్లా భావాలు యథాతథంగానే ఉన్నాయనీ ఉభయ దేశాలమధ్య స్నేహాంకురిరితే అన్ని సమస్యలూ అవేపరిష్కారానికి వస్తాయనే ఆయనభావిస్తున్నాడనీ సర్దారు స్వర్ణసింగు ప్రస్తావించారు. 8 నెలల క్రితం ఢిల్లీవచ్చినప్పుడు షేకబ్దుల్లా ఇండో-పాక్ సంబంధాలను గురించి మత సామరస్యాన్ని గురించి ఎంత ఉత్సాహంతోఉన్నారో ఇప్పుడూఅంతే నని తనకుగలఉన్నతలక్ష్యాలను తమకు అనువైన ఉన్నతమైన పంథాలో పద్ధతిలో ఆయన సాధిస్తారని ఆశిద్దామనీ సర్దారు స్వర్ణసింగుఅన్నారు. ఆగస్టులో జరిగే నెహ్రూస్మారకస మావేశానికి ఢిల్లీకిరావాలనిందనీ షేకబ్దుల్లాను పిలిచారనీ అప్పుడు ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి ఇతర కేంద్రనాయకులూ అబ్దుల్లాతోతిరిగిఅభిప్రాయాలు వెలుసుకొనేందుకు చర్చలకూ కుతూహలపడగలరనీ ఇ తకన్నముందే అబ్దుల్లా ఢిల్లీ వచ్చేవిషయం తనకుతెలియదనీ ఆయన వివరించారు.

## బ్యాంకులను జాతీయం చేయాలని గోపాలన్

గోరఖ్‌పూర్, జులై 28

బ్యాంకులను జాతీయము చేయడం ప్రభుత్వము వాణిజ్యాన్ని చేపట్టడము ద్వారా అధిక ధరల సమస్య పరిష్కరింపబడుతుందని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇక్కడొక బహిరంగ సభలో చెప్పారు. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిపోయినదనీ అయితే పంపిణీ విధానముపై కొద్దిమంది "గుత్తాధిపత్యము" వహించడము తప్ప అనీ ఆహార సమస్యను పరిష్కరించడములో ప్రభుత్వము పూర్తిగా విఫలమైనదని అన్నారు.

ప్రతిపక్ష పార్టీలు రాజకీయ విధానాలను నిస్పృహించి ఈసమస్య పరిష్కారానికై ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## లండన్‌లో తిలక్ జయంతి

నవభారత నిర్మాతకు డాక్టర్ జీవరాజ్ మెహతా జోహార్లు

లండన్, జులై 28

"మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ నవభారతాన్ని నిర్మించడానికి సర్వమూ సిద్ధంచేసిన మహా నాయకుడు లోకమాన్యుడు" అన్నారు లండన్‌లోని భారత హైకమీషనర్ డాక్టరు జీవరాజ్ మెహతా, భారత తత్వవేత్త, స్వాతంత్ర్య సమర సేనాని తిలక్ జయంత్యుత్సవం సందర్భములో ఇటీవల జరిగిన విందులో డాక్టరు మెహతా పై విధంగా అన్నారు.

40 సంవత్సరాల కిందట లండన్‌లో లోకమాన్యుడు బసచేసిన జేస్ వాటర్‌లోని లోకమాన్య తిలక్ భవనంలో జరిగిన ఈ ఉత్సవాలలో ప్రధానవక్త డాక్టరు మెహతా. ఆభవనాన్ని తిలక్ స్మారక సంస్థ తీసుకుని లండన్‌లో విద్యాశిక్షణ పొందుతున్న భారతీయులకు ఆవాసం ఏర్పాటు చేసినది.

తిలక్ జీవిత కథను వివరించినారు డాక్టరు మెహతా. పదకు స్వాతంత్ర్యము లభింపజేసిన ఉద్యమాన్ని నడిపి చదంలో తిలక్ ఎన్ని త్యాగాలుచేసినదీ ఉద్ఘాటించి ఇట్లా చెప్పినారు "నవభారత నిర్మాతగా వినుతికెక్కినాడు తిలక్. అట్టి మహానాయకుని స్మారక చిహ్నంగా యీ భవనాన్ని నిర్వహించడమేకాక, లండన్‌లో భారతీయ సంస్కృతి కేంద్రాన్ని ఏర్పాటు చేయడంద్వారా వారిపేరును శాశ్వతము చెయ్యాలని యత్నిస్తున్న ఈ సంస్థ కార్యకలాపాలతో నాకు సంబంధము ఏర్పడిన దుకు చాలా సంతోషముగా ఉన్నది".

భారతీయ సంస్కృతి కేంద్రము ఏర్పాటుకువిరాళాల సేకరణ త్వరలో ప్రారంభిచాలనుకుంటున్నామన్నారు తిలక్ స్మారకసంస్థ సహాయ కార్యదర్శి శ్రీ డి.వి తహ్మాంకర్ ఇప్పటికి పౌ 1,00,000ల విరాళం వసూలయినదని-ఇందులో ఎక్కువ మొత్తం భారతీయులిచ్చినది. భారతీయ సంస్కృతి కేంద్రంఏర్పాటుకుకనీసంపౌ3,50,000 లయినా అవసరమనుకుంటున్నామన్నారు.

బెర్ట్రాండ్ రస్సెల్, కాంటర్‌బరీ ఆర్చిబిషప్, డెవన్‌షైర్ ప్రభువుప్రభృతులు బలపరుస్తున్నారు ఈ కృషిని. బ్రిటన్‌లో తిలకు అభిమానులున్నారు కనుక ఇండియా-బ్రిటన్‌ల కృషిగా ఏర్పాటవుతుంది ఈ కేంద్రం.

భారత సాంస్కృతిక కేంద్రములో భారతీయ నాటక మందిరమూ, లండనులోని భారతీయులందరికీ ఉపయోగపడే సమావేశ మందిరమూ, భారత దేశంలోజరిగే అభ్యున్నతిని పరిచయం చేసే ప్రదర్శన మందిరమూ ఉంటవి.

## ఐ.ఎన్.టి.యు.సి. నూత్న కార్యాలయం

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 28

రాష్ట్ర ప్రభుత్వం ఆహార పరిస్థితిని తుడ్డముగా తెలుసుకున్నదనీ, ఆహార పదార్థములు విరివిగా లభ్యంకావడానికి సాయశక్తులా ప్రయత్నాలుజరుపగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీయిచ్చారు. జిల్లాల మరియు జంటనగరాలజనులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

నారాయణగూడాలోని ఐ.ఎన్.టి.యు.సి. నూతన కార్యాలయానికి ముఖ్యమంత్రి ఈమధ్య ప్రారంభోత్సవము చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐ.ఎన్.టి.యు.సి. శాఖాధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. స్వంత భవనాన్ని నిర్మించుకున్నందుకుగాను శ్రీ జి. సంజీవరెడ్డిని, బి.వి. గురుమూర్తి, ఎన్. రాంచంద్రారెడ్డి, జె. వి. నరసింగరావు అభినందించారు.

## పురుగులను చంపే రంగు

లండన్, జులై 28

పురుగులను చంపే రంగును లాంక్షైర్, డార్వెన్‌లోని వాల్పముర్ అండ్‌కో లిమిటెడ్ తయారు చేసినది ఈ రంగునుపూస్తే డబ్బాలవంటి వాటిమీద వ్రాలే క్రిములూ, పాకేపురుగులూ వెంటనే మరణిస్తయ్. రంగు పోనంత కాలమూ అంతే. క్రిములను చంపే రంగులను తయారు చేయడం కొత్తసంగతేమీకాదు. అయితే ఈ రంగుకూ ఇంతవరకూ తయారయిన ఇతరరంగులకూ కొన్ని తేడాలున్నయ్. మొదటిది ఉష్ణోగ్రతలవల్ల ఈ రంగు కరిగిపోదు. రెండవది నీటిలో చెడిపోదు. రెండు సంవత్సరాల తర్వాత ఈ రంగు పూసిన డబ్బాలమీద ఎక్కే పురుగులు చచ్చినవని ప్రయోగాలలో తేలినది. దీనివల్ల మనుషులకు హానిలేదు.

# అన్నదాత ఆంధ్రమాత!

"వానల్లుకురవాలివరిచేలుపండాలి మా అమ్మ వండాలి మాబొజ్జ నిండాలి-" అన్న బాల గేయము తెలియని తెలుగు బిడ్డ వుండడు. వానకూ-వరికీ సంబంధం వుంది. వరికీ-ఆంధ్రుడికీ బాంధవ్యం వుంది. ఆంధ్ర దేశం పండించే పంటలలో మొదటిది వరి. వరి అనగానే వాన గుర్తుకొస్తుంది. ఇప్పుడు వానాకాలము వస్తూవుంది. వానాకాలములో అందాల ఆకాశం మబ్బుల్ని తొడుక్కుంటుంది. నల్లటి మబ్బుల మధ్య తెల్లగా మెరుస్తుంది మెరుపుతీగ. ఆ కాలంలోనే ఆకాశానికి అడ్డంగా- బిడ్డను దగ్గరకు తీసుకుంటున్న తల్లి కౌగిలిలా- వెలుగుతుంది ఇంద్ర ధనుస్సు.

ఏడు రంగులు కలిస్తే ఇంద్ర ధనుస్సు. బోలెడు రత్న మాణిక్యాలు కలిపితే ఒక నోరము. అనేక రాష్ట్రాలు కలిస్తే ఒక దేశం. అట్లాగే ఎన్నో సమస్యలు కలిస్తే ఒక ప్రయత్నం. నేడు భగీరథ యత్నం మన దేశాన్ని ముందుకు నడిపించడం. ఈ యత్నములో మొదటి కార్యం దేశానికి సరిపడే తిండి గింజలు పండించడం. ఈ ప్రగతి యుద్ధంలో ప్రథమ వీరులు మన రయితులు.

"కాండము తొలుచు పురుగు" నరికట్టుటకై వరి నారుమడిమీద "ఎండ్రిన్" చల్లుట.

ఎకరాకు సగటున 1500 కిలోగ్రాముల వరి దిగుబడి అయింది. ఒన్నిచోటులున్న వివిధ రకాల నేలలకు సరిపడే ఎరువుల ఎకరం ఒక్కంటికి వివరాలను పౌనులలో ఇచ్చాము:

[4వ పేజీ చూడుడు]



సరి కొత్త మేలురకాల వరిని సృష్టించే ఒక పరిశోధనా కేంద్రం వారి మడి.

కృష్ణా గోదావరులు జీవనదులు; తెలుగుతల్లికి మణిమాలలు; తెనుగు రయితుకు జీవన ధారలు. వీటి ధర్మమా అని పుష్కలముగా తిండి గింజలు పండించి అందరికీ ఇంత అన్నం పెట్టి అన్నపూర్ణ అయింది ఆంధ్ర మాత.

దేశములోని ప్రతి మనిషీ ఒక సమస్యే. నేడు భారత దేశానికి 36 కోట్ల సమస్యలున్నాయి-" అన్నారు ప్రియతములు పండిట్ నెహ్రూ గారు. అట్లాగే ఆంధ్ర దేశములోని అన్ని ప్రాంతాలూ వరిని పండించినా అన్ని ప్రాంతాలకూ వేర్వేరు సమస్యలున్నాయి. తెలంగాణా, రాయల సీమ సర్కార్లు ఆంధ్ర దేశపు ఈ మూడు ప్రాంతాలలోని నీటి వసతులు, శీతోష్ణ పరిస్థితులు, ఆహార విషయములో అభిరుచులు- అన్నిటిలో వ్యత్యాసాలున్నాయి. వానదేవుడుకనికరించి బావులనూ, చెరువులనూ నింపితే గాని వరిసాగు సాగదు తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో. కోస్తా ప్రాంతములలో నదులదయచల్లగా వుంది. ఒక వయిపు పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో లాగున రెండు నుండి ఆరు అడుగుల లోతు నీటిలో వరిని పండిస్తారు. ఇంకొకవయిపుఅరకులోయలోని కొండ చాలులలో సముద్రమట్టానికి దాదాపు 3000 అడుగుల ఎత్తున వరి సాగు జరుగుతుంది. ఈ తేడాల వలన ఏర్పడే సమస్యలను పరిష్కరించాలి. అందుకు ప్రయత్నము జరుగుతున్నది.

### వరి రకాలు

ఆంధ్ర రాష్ట్రములో 15 వరి పరిశోధనా కేంద్రాలు వున్నాయి. రసాయనిక ఎరువులనందుకుని, పడిపోకుండా నిలబడి, ఎక్కువ దిగుబడి నివ్వగల క్రొత్త వరి రకాలను-రాష్ట్రములోని వివిధ పరిస్థితులకు అనుకూలమయిన క్రొత్త వరి రకాలను-సృష్టించడానికి ఈ కేంద్రాలు కృషి చేస్తున్నాయి. నిరంతరమైన కృషి వలన ఈ కేంద్రాలు ఇంత వరకు రమారమి 80 మేలు రకాల వరిని సృష్టించ గలిగాయి. వీనిలో 33 రకాలను గురించి తెనుగు రయితులకు చెప్పవలసినఅవసరమే లేదు. వారిదివరకే ఈ కొత్త రకాలను విరివిగాసాగుచేస్తున్నారు. వాటిలో ముఖ్యమయినవి ఈ క్రిందివి:

ఎక్కువ ప్రచారము పొందినవి, అన్ని ప్రాంతాలకూ అనుకూలమయిన రకాలు ఎం.టి,యు-1, ఎస్-ఎల్-ఓ-13, హెచ్-ఆర్-35, జి-ఇ-బి-24, ఆర్-డి-ఆర్-4, ఎం-టి-యు-3.

రెండవ పంటకు [దాళవాకు] అనువయిన రకాలు ఎం-టి-యు-15, పి-ఎల్-ఏ-1,ఎస్-ఎల్-ఓ-16, హెచ్-ఆర్-19, ఆర్.టి.ఆర్-7.

నీరు నిలువవుండు చోట్లకు తగిన రకాలు పి.ఎల్.ఏ-ఏ,పి.ఏల్.ఏ-3, పి.ఎల్.ఏ-4.

సువాసనకల రకాలు- హెచ్. ఆర్-22, 47, 59.

మెట్ట సాగుచేయదగిన రకాలు-ఎం.టి.యు-17, ఎం.టి.యు-18.

చవిటిభూములకు తగినరకాలు:

[1] దీర్ఘకాలపు పంట- సి. 10022, 10034.

[2] కొద్ది కాలపు పంట- సి. 1052, 1327.

అగ్గి తెగులును నిరోధించుకోగల రకాలు- 6517, ఎం-1634, సి-5352.

ప్రతి యేటా దాదాపు 5000 టన్నుల మేలురకపు వరివిత్తనాలను రాష్ట్ర వ్యవసాయశాఖవారు రైతులకు అందజేస్తున్నారు. వరి సాగు చేస్తున్న భూమిలో 70శాతం విస్తీర్ణం మేరకు మేలురకపు రకాలనే పండిస్తున్నారు. చక్కటి నీటి పారుదల సౌకర్యముగల డెల్టా ప్రాంతాలలోని వరి పండించే భూమిలో దాదాపు నూటికి నూరు పాళ్ళు మేలురకాల వరియే కనబడుతుంది.

### నేల రకాలు-ఎరువులు

ఆంధ్ర దేశంలో నేల వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా వుంది. కోస్తా ప్రాంతంలో ఇసుక నేలలుంటే తీరానికి దూరంగావున్న ప్రాంతంలో బంకమన్ను నేలలు ఉన్నాయి. అంతేకాదు. వరిసాగుకు అనువయిన నల్ల ప్రత్తి నేలలూ, ఎర్ర చెక్కు నేలలూ, ఒండలి నేలలూ, కోస్తా ప్రాంతపు గరుము నేలలూ కూడా వున్నాయి. డెల్టా ప్రాంతంలోని బంకమన్ను నేల్లో

## భూమి,పుట్రాలేని వ్యవసాయ కార్మికులు

ఇళ్ళస్థలాలు కేటాయించాలని కేంద్ర ఆదేశం

న్యూఢిల్లీ, జులై 28

భూమి, పుట్రాలేని కార్మికులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు తక్షణ చర్యలు తీసుకొనవలసిందని కేంద్ర నిర్మాణ,గృహనిర్మాణ మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

ఈ పథకాన్ని అమలు జరిపేందుకు రాష్ట్రప్రభుత్వాలేమి చర్యలు తీసుకోలేదని యిక్కడ సమావేశమైన కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ, ప్రణాళికా సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

భూములు లేని వ్యవసాయ కార్మికులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడడానికి ఆర్థిక సహాయం చేసేందుకుగాను తృతీయ ప్రణాళికలో గ్రామీణ గృహనిర్మాణ పథకంకింద రూ 5కోట్లు కేటాయించారు. కేంద్రప్రభుత్వము యీ మొత్తాన్నంతనూ రాష్ట్రాలకు గ్రాంటుగా యిస్తుంది.

సాంఘికాభ్యున్నతి కృషిలో యీ పథకానికి అత్యంత ప్రాముఖ్యమున్నదనీ, రాష్ట్రప్రభుత్వాలు ఈపథకంపట్ల తక్షణ శ్రద్ధవహించి అమలుజరుపాలనీ కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన లేఖలో పేర్కొన్నది. ఈ పథకం ప్రగతిని వివరించే నివేదికలను మూడు నెలలకొకసారి పంపవలసిందని కూడా కేంద్రమంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది.

గ్రామ పంచాయతీలూ,పంచాయతీ సమితులద్వారా యీ పథకాన్ని అమలుజరప వలసిందని యీ శాఖ రాష్ట్రప్రభుత్వాలకు సలహాయిచ్చింది.

## పోతరాజు ప్రభృతుల విడుదలకు హైకోర్టు ఉత్తరువు

కృష్ణలంక దహనకాండ సందర్భంలో నిర్బంధితులు

హైదరాబాద్, జులై 28

శాసన సభ్యుడు తమ్మిన పోతరాజు మరినలుగురు వ్యక్తులను (విజయవాడ) జామీనుపై విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మిర్జా నేడు ఉత్తరువులను జారీ చేశారు. విజయవాడలో ఈమధ్య జరిగిన గృహదహనాల సందర్భములో వారు నిర్బంధించబడినారు. కేసు కృష్ణాజిల్లా సెషన్స్ కోర్టులో ఇంకా విచారణ జరుగవలసియున్నది.

మన దేశపు మంచి వరి రకమైన "జి. ఇ.బి. 24" ను, మేలురకపు జపాను వరి "రిక్కూ-132" తో సంకరము చేయగా,పడిపోని బలిష్ఠమైన మొక్కలుగల క్రొత్త వరి రకములు సృష్టింపబడినవి.

సహకారయుతమైన వాతావరణమును సృష్టించుకొని, ఐకమత్యముతో మనమంతరమూ భారత దేశ అభివృద్ధికీ, మన దేశప్రజల సౌభాగ్యానికీపాటుపడదాము. ఈ ఒక్క పద్ధతి ద్వారానే మనం మన భారతమాత సేవ చేయగలుగుతాము; బలిష్టమైన, మహోన్నతమైన బృహద్భారత నిర్మాణానికి ఇది ఒక్కటే మార్గం.

—జవహర్‌లాల్ నెహ్రూ

ఒకే జాతి, ఒకే దేశం

దేశములోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు—ఒక ప్రత్యేక సమస్యపైన తమ తమ అభిప్రాయాలు ఎంత తీవ్రమైనవి అయినా—తాము ప్రథమంగా భారతీయులమనీ; ఒకే జాతి, ఒకే దేశము అనే పరిపక్వతలేని ఒకే సూత్రానికి కట్టుబడి మాత్రమే తమ విదేశాలను పరిష్కరించుకోవలసినదనీ విస్మరించరాదు.

—లాల్ బహదూర్ శాస్త్రి
ప్రధాన మంత్రి

దేశప్రజలందరికీ స్వాతంత్ర్య, సౌభాగ్యాలతో పటిష్టమైన భారతదేశాన్ని నిర్మించాలనే మన మార్గం తిన్నగానేనదీ, స్పష్టమైనదీను.

ధైర్యముతో, స్థిర నిశ్చయముతో, సహన సద్భావములతో ఒకే జాతిగా పని చేసి, కలసి మెలసి ప్రగతిమార్గములో పురోగమిద్దాం.

ఈ నాడు మనం ఎదుర్కొనే సమస్యలన్నిటికీ క్రమశిక్షణ, ఐకమత్యముతో పని చేయడం—ఇదే పరిష్కార మార్గాలు.

జై హింద్

ఐకమత్యాన్ని, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించండి.

DA 64/148

# సనత్ నగర్ ఔషధ కర్మాగారం

మూడువేల గడపలతో హైదరాబాదులో కొత్తగా ఒక పట్నవాసమే వెలుస్తున్నది సనత్‌నగర్. అక్కడే 20 కోట్లరూపాయల వ్యయంతో జాతీయ ప్రాముఖ్యంగల యస్. డి. పి. అని వాడుకలోకి వచ్చిన బృహత్తరమైన సంయోగిత ఔషధ కర్మాగారం నిర్మాణమవుతున్నది. కర్మాగారనిర్మాతల, కార్యకరల నివాసార్థం ఆధునిక సౌకర్యాలన్నీవున్న గృహాలు, చేరువలో పార్కులు, ఆసుపత్రులు, పాఠశాలలు, వ్యాయామశాలలు తీర్చిదిద్దినట్టు కట్టబడుతున్నాయి. ఈ సంయోజన నిర్వహణ 1962 సెప్టెంబర్లో మొదలయింది. 1965ఆసాంతాసికల్లా యీ సనత్‌నగర్ కర్మాగారం ఉత్పత్తిలోకి అడుగు పెడుతుంది. ఇటీవల లోక్‌సభకు భారత ప్రభుత్వం సమర్పించిన నివేదికలో కూడా యీపని చురుకుగా సాగుతున్నట్టు చెప్పబడ్డది.

ఔషధాల ఉత్పత్తిలో వచ్చిన ఆధునిక, సాంకేతిక ప్రక్రియలన్నీ యీ పరిశ్రమలో ప్రవేశపెట్టబడుతున్నందువల్ల కుశల హస్తులైన కార్యకర్తలు కావలసి వస్తున్నారు. ఈకర్మాగారపు సిబ్బంది 1,700మందిలో 1 200ఇంజనీర్లు, 250మంది సాంకేతిక నిపుణులు వుంటారు.

ఆరున్నర కోట్ల రూపాయల విలువ చేసే సంయోగిత ఔషధాలను, రసాయనాలను యీకర్మాగారం ఉత్పత్తి చేస్తుందని అంచనా వేశారు.

మొదట్లో యీమందులు మూలికల నుండి, ఉద్భిజ్జములనుండి తయారు చెయ్యబడుతూ వచ్చాయి. ఇప్పుడు రసాయన శాస్త్రంలో వచ్చిన అభివృద్ధివల్ల తరుగుల్మాద్ వృక్షాలలోని లక్షణాలను విశ్లేషించి తెలుసుకొనవీలవుతున్నది. ఏఔషధం ఎంత ప్రమాణంలో యివ్వబడితే అది ప్రాణి దేహధర్మాన్ని ఎ తవరకు ప్రభావితము చెయ్యగలుగుతుందో కూడా కనిపెట్టటం జరుగుతున్నది. రసాయనాల స్వరూప లక్షణాలు తెలుసుకొనబడుతున్నందువల్ల యిప్పుడు సేంద్రియ రసాయనాల సంయోగీకరణవల్ల కొత్తకొత్త ఔషధాలు శక్తివంతమైన విగాతయారవుతున్నాయి. రోగనివారణకై వైద్యులకివి మంచి సాధనాలవుతున్నాయి.

జి. కాటగడ్డ, కె.ఎస్.రావు

---

సల్ఫా డ్రగ్గులు, క్షయ నిరోధక ఔషధాలు, బి కాంప్లెక్స్‌వంటి విటమిన్ మందులు ఉపశమన సాధక, జ్వర నివారక ఔషధాలు యిక్కడ ఉత్పత్తి అవుతాయి.

అతిసారము, నులిగడుపు, పడిశెము రొంప, ఊపిరితిత్తులవాపు, వాతరోగం మస్తిష్క వ్యాధుల చికిత్సకు గంధక మిశ్రితాలైన యీఔషధాలు సంజీవనంటివి. ఎటా యీకర్మాగారం 510 టన్నుల సల్ఫాడ్రగ్గులను తయారు చేస్తుంది. దేశమొత్తాన 1962 లో ఉత్పత్తిఅయిన యీ రకపు మందుల కంటే ఇది 2 న్నర రెట్లు ఎక్కువ. 3వ పంచవర్ష ప్రణాళిక అంతానికి దేశావశ్యకతలు 1000 టన్నులని అంచనా వేయగా అందులో సగానికిపైగా యీ మందులు సరిపోతాయి. ఇప్పటివరకూ యీఔషధాలను విదేశాలనుండి దిగుమతి చేసుకొనటంకంటే ఉత్పత్తి చేపట్టటం ఎంతైనా అభిలషించదగ్గది. ఔషధోత్పాదన సంబంధంగా మన ప్రభుత్వం జరిపిన అన్వేషణలు, ప్రయత్నాల ఫలితంగా సోవియట్ పరిశోధనలబృందం ఒకటి ప్రభుత్వాహ్వానంపై 1956లో మనదేశానికి వచ్చింది. ఆ ప్రతిపాదనల బృందం పరిశీలనలను జరిపి ఔషధీకరణ పరిశ్రమలను ఎక్కడ ఏ విధంగా నిర్మాణం చెయ్యవచ్చునో ప్రభుత్వానికి నివేదించింది. భారత ఔషధీకరణ పరిశ్రమ చరిత్రలో యీ నివేదికతో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనది.

జాతీయ ఔషధీకరణ పరిశ్రమకు ఒక పునాదిగా రూపొందింది సనత్‌నగర్ ఔషధకర్మాగారం. దీనితో పాటు యీ రంగంలో పేర్కొనవలసినవి రుషికేశ్ క్రిమిసంహారక ఔషధోత్పాదక కర్మాగారం, మద్రాసుశస్త్రచికిత్సా పరికరాల నిర్మాణ కర్మాగారం. ఈ రెండూ నిర్మాణంలో వున్నాయి. ఈ నిర్మాణాలన్నిటికీ మిత్ర భారతదేశానికి సోవియట్ దేశం సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని ఇస్తున్నది. ఈ నిర్మాణ, నిర్వహణలకు కావలసిన జాతీయ సిబ్బందికోసం, అనేక మంది భారతీయ కార్యకర్తలు సోవియట్ దేశపు ఔషధీకరణ ఉన్నత విద్యాసంస్థలలో శిక్షణ పొందలేకున్నారు. సనత్‌నగర్ కర్మాగారపు సిబ్బందికి చెందిన 70 మంది ప్రవీణులకు సోవియట్ దేశంలో ఉన్నత శిక్షణ యివ్వబడుతుంది. భారత దేశంలో దొరకని యీ కర్మాగారానికి కావలసిన యంత్రాలను, ఉపకరణములను సోవియట్ దేశ సమకూర్చిపెడుతుంది.

భారత ఔషధీకరణ పరిశ్రమ ఉన్నత సాంకేతిక సహకారాన్ని విదేశాలనుండి పొందటంలో యిది కొత్తకాదు. మేఅండ్ బైఎర్, స్కిట్స్ మొదలైన సంస్థలతో మన పరిశ్రమకు సంబంధాలు వుంటూనే వున్నాయి. టాటా, సారాభాయి మొదలైనసంస్థలు కూడా విదేశసంస్థలతో సంయుక్తంగా ఔషధాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇందుకుగాను రాయల్టీ రూపంలో విదేశాలకు పెద్ద పెద్ద మొత్తాలను చెల్లించవలసివస్తున్నది. ఈ కారణంగా ముందులధర 12 1/2 నుండి 15 శాతం పెరిగి ప్రియమవడం అందరికీ తెలిసిన విషయమే. సోవియట్ సహకారంతో ప్రజారంగంలో నిర్మాణమవుతున్న ఈ పరిశ్రమలకు అటువంటి వైకల్యాలు ఏవీలేవు. ఈ సంబంధంగా సోవియట్ దేశమిస్తున్న దీర్ఘకాల ఋణాన్ని, వాయిదాలలో, రూపాయలలో తిరిగి చెల్లించవచ్చు. వడ్డీ కూడా నామమాత్రమైనదే. ఈ విధంగా విదేశద్రవ్యమారకం కూడా మన దేశానికి చాలా పొదుపు అవుతున్నది.

మనదేశంలో పెద్ద ఎత్తున యీ సంయోగిత ఔషధాలు ఉత్పత్తి కావటం వ్యాధినిరోధక, నివారణ కృషికే మహోపకృతి అవుతుండటంతో యీ సనత్‌నగర్ కర్మాగారం, దేశానికొక ఆశాజ్యోతిగా, ఔషధీకరణ పరిశ్రమకు శిఖరదీపంగా శోభిల్లుతున్నది.

—....

## గౌలిపుర సారస్వత అకాడమి ఎన్నికలు

హైదరాబాదు, జులై 28

గౌలీపుర "సారస్వత అకాడమి" అధ్యక్షుడుగా శ్రీ యస్. వి జగన్నాథం ఎన్నికైనారు, ఉపాధ్యక్షుడు శ్రీ పి. భాస్కరరావు, కార్యదర్శిగా శ్రీ టి. పార్థసారథి, ఉపకార్యదర్శి, కోశాధికారిగా శ్రీ పి. శంకరదాస్ కూడా ఎన్నికయ్యారు.

.....

## రొట్టెలు, బిస్కట్ల తయారీ పరిశ్రమాభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 28

ఆస్ట్రేలియాలోని రొట్టెలతయారీ పారిశ్రామిక పరిశోధనసంస్థ డైరెక్టరు శ్రీ ఎరిక్ ఇ. బాండ్ భారతదేశంలో రొట్టెల తయారీ పరిశ్రమ తదనుబంధ పరిశ్రమల అభివృద్ధి విషయమై కేంద్ర ప్రభుత్వానికి సలహాలుఇచ్చే నిమిత్తం ఈవేళ న్యూఢిల్లీకి విచ్చేశారు. ఆయన భారతదేశంలో సెప్టెంబరు 7 వ తేదీ వరకు ఉంటారు. ఆయన భారతదేశంలో పర్యటన సందర్భంగా ఆగ్రా, లక్నో, కలకత్తా, బొంబాయి; హైదరాబాదు, మద్రాసు, బెంగుళూరు, మైసూరు, త్రివేండ్రం, చండిగర్హ్ లలోని రొట్టెల తయారీ పరిశ్రమలను సందర్శిస్తారు. దేశంలో పర్యటనానంతరం ఆయనభారత ప్రభుత్వానికి సమర్పించగల నివేదిక దేశంలో ఈ పరిశ్రమను అభివృద్ధి పరచడానికి రొట్టెలు, బిస్కట్లు మొదలైనవాటి వాడకం, అమ్మకం ఎక్కువ చేయడానికి కృషి చెయ్యడానికి తోడ్పడగలదని ఆశించబడుతోంది.

# భారత ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకొరకు 52 కేంద్ర పాఠశాలలు

## యేర్పాటు

న్యూఢిల్లీ, జులై 28

ఒక ఊరు నుంచి మరో ఊరుకు బదిలీచేయబడే కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లలకోసమని భారతప్రభుత్వం 52 హయ్యర్ సెకండరీ పాఠశాలలను తెరిచింది. ప్రస్తుత విద్యాసంవత్సరం ఆరంభం నుంచీ ఈ పాఠశాలలు పని చేయనారంభించాయి. 1964-65లో అటువంటి పాఠశాలలు మరో ఐదింటిని యేర్పాటు చేయాలని గూడా ఆలోచిస్తున్నారు.

ఈ పాఠశాలలను సామాన్యముగా కేంద్ర పాఠశాలలని పిలుస్తారు. న్యూఢిల్లీలోని కేంద్రసెకండరీ విద్యామండలి నిర్వహిచే అఖిల భారత హయ్యర్ సెకండరీ పరీక్షకు ఈ పాఠశాలలు విద్యార్థులను తయారు చేస్తాయి. ఈ హయ్యరు సెకండరీ తరగతులలో వ్యాకరణాది శాస్త్రాంశాలలోనూ, విజ్ఞానశాస్త్రాలలోనూ 16 పాఠ్యాంశాలను బోధిస్తారు. ఈ పాఠశాలలన్నింటిలోనూ ఇంగ్లీషులోగానీ లేదా హిందీలోగానీ విద్యాబోధన కొనసాగుతుంది.

ఈ పాఠశాలలలో 1నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులు బోధనారుసు చెల్లించవసరం లేదు. అయితే తొమ్మిదవ తరగతి విద్యార్థులు నెలకు రూ.6 చొప్పున 10వ తరగతి విద్యార్థులు నెలకు రూ 7 చొప్పున 11వ తరగతి విద్యార్థులు నెలకు రూ 8 చొప్పున బోధనరుసుము చెల్లించాలి. ఈ అత్యవసర పరిస్థితి కాలంలో జె.సి.ఓ.ల పిల్లలూ యితర హోదాలవారి పిల్లలూ ఈ హోదాలకు సమాన హోదాలలో వున్నవారి పిల్లలూ బోధనారుసుం చెల్లించవసరంలేదు. కానీ ఒకటి నుంచి 5 వతరగతి వరకు విద్యార్థులు నెలకు ఒక రూపాయి చొప్పున 6వ తరగతి నుంచి 11వ తరగతి వరకు విద్యార్థులు నెలకు రూ. 2 చొప్పున విద్యార్థుల నిధికి డబ్బు చెల్లించాలి బోధనారుసు కాకుండా ఈ పాఠశాలలలో ఈ డబ్బు మాత్రమే అదనముగా చెల్లించవలసివుంటుంది.

ఈ పాఠశాలల ప్రత్యేక లక్షణమేమంటే వీటిలో విద్యార్థులకు బోధించటానికి మంచి అర్హతలుగల అధ్యాపకులు తగినంతమంది వుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో సైనికుల పిల్లల హయ్యర్ సెకండరీ స్కూల్ అన్న పేరుతో త్రిముల్ ఘరీలోనూ కేంద్ర పాఠశాల అన్న పేరుతో నికిందరాబాదులో పికెట్ ప్రాంతంలోనూ ఈ పాఠశాలలను యేర్పాటుచేశారు.

.....

## శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

### అమెరికా రీసెర్చి గ్రాంటు

వాషింగ్టన్, జూలై 28

భారత-పాకిస్తాన్ దేశాలలో రామమునగ (టొమాటో), వంగచెట్ల తెగుళ్ళ నివారణకు సూర్యరశ్మితో పని చేసే నీటిపంపు తయారీకి పరిశోధనలు చేసే నిమిత్తం అమెరికా గ్రాంట్లుమంజూరు చేసినది.

అమెరికా పి. ఎల్-480 నిధుల నుంచి రూపాయలలోనూ, అమెరికా వ్యవసాయ శాఖనుంచీ ఈ గ్రాంట్లు ఇస్తారు.

టొమాటో, వంగ మొక్కలకు తెగుళ్ళు ఎట్లావచ్చేది అందువల్ల మొక్కలలో కలిగే మార్పుల గురించి పరిశీలించేనిమిత్తం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ శాస్త్రజ్ఞులకు 10,276 డాలర్లకు సమానమైన రూపాయలను ఇస్తారు. ఈ గ్రాంటును మూడేళ్ళలో ఇస్తారు. ఈ శాస్త్రవేత్తలు అందజేసే సమాచారంతో అమెరికన్ శాస్త్రజ్ఞులు తెగుళ్ళు తగలని టొమాటో, వంగ నారు రూపొందించడానికి కృషి చేస్తారు.

లాహోరు [పాకిస్తాన్‌లోని] అణుశక్తి కేంద్రానికి రూపాయలలో ఇచ్చే 11,868 డాలర్ల గ్రాంటు మార్యరశ్మితో నీటి పంపు తయారుచేయడానికి వినియోగిస్తారు విద్యుచ్ఛక్తి కొరతగా ఉన్న అనేక దేశాలలో సేద్యపు నీటివనరులను కల్పించుకోటానికి ఈ పంపు ఉపయోగపడుతుంది.

లాహోరు శాస్త్రజ్ఞులు ఈపంపువిషయంలో చేసే పరిశోధనలవల్ల లభించే సమాచారాన్ని వినియోగించుకొని అమెరికన్ శాస్త్రజ్ఞులు వివిధ రకాల ఇంధనాలతో పనిచేసే నీటి పంపులు తయారుచేయడానికి కృషి చేస్తారని అమెరికా వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

——

## ఎడ్‌పల్లి హైస్కూలు విద్యార్థి సంఘం

ఎడ్‌పల్లి, జులై 28

ఎడ్‌పల్లి జిల్లాపరిషత్తు హైస్కూల్ విద్యార్థిసంఘానికి ఈక్రిందివారు ఎన్నికయ్యారు.

[పనిచేయు]: కె. వారాయణ, సెక్రటరీ: కె. పోచరెడ్డి, వైస్ప్రెసిడెంట్: కె. లింగారావు, జాయింట్ సెక్రటరీ: కె సత్యనారాయణ, గేమ్సు సెక్రటరీ: ఎస్. శివరాం

# ఆసియా, ఆఫ్రికా దేశాలలోని యువజనులు

## ప్రభావితం చేయడానికి చైనా తాపత్రయం

న్యూఢిల్లీ, జులై 28

క్రొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో యువజన సంస్థలపై తమ ప్రభావం ప్రసరింప చెయ్యడానికి చైనా తాపత్రయ పడుతోంది. ఈ ఉద్దేశంతోనే ఇటీవల పెకింగ్ మద్దతుతో ఆసియా, ఆఫ్రికా యువజన సమైక్యతా సాధన సంఘం ఒకటి ఏర్పాటు చెయ్యడానికి ఉద్దేశించడినది. ఆసియా, ఆఫ్రికా దేశాలలోని యువజనులను ఆకర్షించడానికి చైనాలో యువకుల నిజంగా భూతల స్వర్గంలో ఉన్నట్లే చిత్రిస్తూ పెకింగ్ బ్రహ్మాండమైన ప్రచారం చేస్తున్నది. కాని చైనా విద్యార్థులు, యువకులు చెబుతున్న విషయాలను బట్టి చూస్తే పెకింగ్ ప్రచారం ఎంత వాస్తవ దూరమైనదో మనకు అవగతము అవుతుంది. చైనాలో యువకులు, స్త్రీలు గడుపుతున్న దుర్భర జీవితాన్ని గురించిన విశేషాలు చైనా పత్రికలలో సంపాదకునకు లేఖలు అన్న శీర్షికకింద ప్రచురితం అవుతున్న లేఖలలో స్పష్టం అవుతోంది వ్యవసాయక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం కేవలం వృథా అని అనేకమంది విద్యార్థులు లేఖలు వ్రాశారు. ఇదేవిధంగా జీవితములో అనేక ఇతరవిషయాలపై పార్టీ అజమాయిషీని నిరసిస్తూ మరికొంతమంది లేఖలు వ్రాశారు.

ఫలితంగా ఆయా పత్రికలు ఒక పెద్ద ప్రచారం ప్రారంభించవలసి వచ్చింది. యువకులంతా పల్లెప్రాంతాలకు వెళ్ళి పనిచెయ్యాలనీ, ఉజ్జ్వల భవిష్యత్తుకు అది ఉత్తమ మార్గమనీ విద్యార్థులకు యువజనులకు నచ్చచెబుతూ ఆపత్రికలు పెద్దపెట్టున ప్రచారము మొదలుపెట్టాయి. దీనికితోడు చైనా యువకులంతా మావో రచనలను తుణ్ణంగా చదివితీరాలని పెకింగ్ ఆదేశించింది.

....—

## బ్యాంకు ఉద్యోగుల కోర్కెలు

### కార్మిక వ్యవహారాల ఛీఫ్ కమిషనరు జోక్యం

న్యూఢిల్లీ, జులై 28

బ్యాంకు ఉద్యోగుల వివాదములో జోక్యము కలుగజేసుకొని దానిని స్నేహపూర్వక వాతావరణములో పరిష్కరించే నిమిత్తము చర్చలు జరుపవలసిందని భారత ప్రభుత్వము కార్మిక వ్యవహారాల ఛీఫ్ కమిషనరును కోరింది. వచ్చే నెలారంభములో తానీ విషయములో చర్చ జరుపుతానని ఆయన అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘానికీ, అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్యకూ అప్పుడు తెలియజేశారు.

బ్యాంకు ఉద్యోగులు తమవైనందిన విధులను నిర్వహించడములో సహాయ నిరాకరణ ధోరణిని ప్రదర్శించి ఇచ్చుమించు ప్రతిష్టంభనకు ఉద్దేశిస్తున్నారన్న వార్తలు వస్తున్నందుకు ప్రభుత్వము విచారిస్తోంది. బ్యాంకు ఉద్యోగుల కోర్కెలను గురించి పరిశీలించేందుకు కృషి జరుగుతున్నందున బ్యాంకు ఉద్యోగులు యథావిధిగా తమ విధి బాధ్యతలను నిర్వర్తించవలసిందని ప్రభుత్వము వారికి విజ్ఞప్తి చేస్తోంది.

....—

## ఎడెన్‌లో ఎన్నికలు

ఎడెన్, జులై 28

ఏడెన్‌లో ఎన్నికలు జరుపడానికై నాందిగా 28 మంది సభ్యులుగల శాసన సభను ఏడెన్ ప్రభుత్వము రద్దు చేసింది. ఏడెన్ శాసనసభను రద్దు చేస్తూ ఇక్కడి శాశ్వతాధిక ప్రతినిధి హైకమీషనర్ అసాధారణ ప్రకటన చేశాడు.

....—

## ధరల అదుపుచేయడానికి బ్యాంకుల జాతీయీకరణ

### ఆవశ్యకమని ఎస్. ఎం. బెనర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 28

పెరుగుతున్న ధరల అదుపుచేయడానికి బ్యాంకుల జాతీయీకరణ అవసరమని పార్లమెంటు సభ్యులు ఎస్. ఎం. బెనర్జీ ఎం. పి. ఇక్కడ అన్నారు

రిజర్వుబ్యాంకు ఉద్యోగుల సంఘం 27 వ వార్షికసమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బెనర్జీ మనదేశంలోని మితవాద ఆర్థికవేత్తలు సహితం ధరల అదుపు చేయడానికి బ్యాంకింగు పరిశ్రమ జాతీయీకరణ అవసరమన్న అభిప్రాయాన్ని కల్గిఉన్నారని అన్నారు. మనదేశ ఆహారపరిస్థితిపై కూడా తగు చర్యలు ప్రభుత్వం తీసుకొనాలిఅని కోరారు.

## ఉక్కు ఉత్పత్తి

### ప్రభుత్వ విధానములో మార్పేమీలేదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 28

ప్రభుత్వ రంగములో ఉక్కుపరిశ్రమాభివృద్ధి విషయములో ప్రభుత్వ విధానములో మార్పేమీలేదని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు ఇక్కడ వివరించారు.

ఒక పత్రికా ప్రకటనచేస్తూ శ్రీసంజీవరెడ్డిగారు ఇలా చెప్పారు: "ఒక ప్రముఖ పత్రికలోతన భాషిస్తూ నేను చెప్పిన కొన్ని విషయాలను గురించి ఇటీవల కొన్ని పత్రికలలో ప్రచురణ అయిన వార్తలు కొన్ని అపోహలకు దారి తీశాయి.

"ఉక్కు పరిశ్రమను అభివృద్ధి పరచడములో విదేశీ పెట్టుబడులు పాల్గొనే ప్రసక్తి లేదు. 1956వ సంవత్సరపు పారిశ్రామిక విధాన తీర్మానములో పొందుపరచిన సూత్రాలకు భిన్నంగా వ్యవహరించే ఉద్దేశము ప్రభుత్వానికి లేదని నేను స్పష్టము చేయదలిచాను కాబట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి పరచటము విషయము లో ప్రభుత్వ విభాగములో మార్పేమీ ఉండదు. ఈ వివరణతో ఈ అపోహ తొలిగి పోతుందని నేను నమ్ముతాను."

.....

## కలరా టీకా మందు

### తయారీకి ప్రమాణాలు

న్యూఢిల్లీ, జులై 28

కలరా టీకాల మందును ఉత్పత్తి చేసే ప్రభుత్వ సంస్థలకూ, ప్రయివేటు సంస్థలకూ, అ దుకవసరమైన సూత్రములను ఇకముందు కౌశాలిలోని ప్రభుత్వ కేంద్ర పరిశోధనా సంస్థవారు సప్లయి చేస్తారు. ఉత్పత్తి సంస్థలు కూడా ఆ క్రియలను శాస్త్రీయ పద్ధతులలో పరీక్ష చేస్తాయి.

ఆ టీకాల మందు నాణ్యము, శక్తి పరీక్షించడానికి జంతువులపై ప్రయోగించి పరీక్షలు జరుపుతారు. అవసరమైన రసాయనిక వస్తువుల దిగుమతి భారత ప్రభుత్వ మందుల కంట్రోలరు సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. కలరా టీకాలమందు తయారీ విధానం పిల్లైనంతవరకూ దేశమందంతటా ఒకే విధముగా ఉండాలనీ, వస్తు గుణదీపికలో పేర్కొన్న ప్రపద్ధతినైనా వాడుక చేయవచ్చునని ఉత్పత్తిదార్లు, మందుల కంట్రోలరుల మధ్య ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

——

## పాఠశాలా విద్యార్థుల ఆరోగ్య రక్షణ పథకం

న్యూఢిల్లీ, జులై 28

పాఠశాలా విద్యార్థుల ఆరోగ్య రక్షణ పథకము కింద ఢిల్లీలోని పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక వైద్య సహాయము కోసము ఆస్పత్రులను వినియోగించుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డా॥ సుశీలానయ్యార్ పాఠశాలల వైద్యులను కోరారు.

పాఠశాలల వైద్యశాఖకు చెందిన 40 మంది వైద్యులు ఇటీవల కేంద్ర ఆరోగ్యమంత్రిని కలుసుకుని ఆ పథకం కింద వైద్యసహాయాన్ని శీఘ్రగతిని మెరుగు పరిచేందుకు ఒక పథకాన్ని సమర్పించారు.

పాఠశాలా విద్యార్థుల ఆరోగ్య రక్షణ పథకము ఉత్తమ ఫలితాలను సాధించాలంటే విద్యార్థుల తల్లితండ్రుల సహకారముతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి.

.....

## ఆగస్టు 12న మహారాష్ట్రలో సమ్మె

బొంబాయి, జులై 28

పెరుగుతున్న ధరలపై ప్రభుత్వ దృష్టిని కేంద్రీకరించడానికి ఆగస్టు 12 వ తేదీన రాష్ట్రవ్యాప్తముగా సమ్మె జరుపుటకు మహారాష్ట్రలోని మూడు ప్రధానవామపక్షాలు మరియు భారత స్టేట్ యూనియన్ సంస్థలు రెండు పిలుపును ఇచ్చాయి.

.....

## సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశం

హైదరాబాద్, జులై 28

సబార్డినేట్ లెజిస్లేషన్ (1963-64) కమిటీ సభ్యులు, 1964 ఆగస్టు 3, 4 వ తేదీలలో సా॥ 3-00 గంటలకు హైద్రాబాదు శాసనసభాభవనాలలోని కమిటీ గదిలో సమావేశమై 1963 వ సం॥ పు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయేతర భూముల అసెస్మెంట్ చట్టం క్రింద రూపొందించిన నిబంధనలనూ, సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటి ముసాయిదా [తృతీయ] నివేదికనూ పరిశీలిస్తారు.

[8వ పేజీ తరువాయి]

| నీరు పట్టి పండించే వరిపంట | నత్రజని | పొటాష్ | ఫాస్ఫేటు |
|---|---|---|---|
| కోస్తా ఒండలి నేలలు | 35 | 15 | .... |
| చిత్తూరు, నెల్లూరు, కడప, అనంతపూరు జిల్లాలు | 30 | 30 | 30 |
| పశ్చిమ గోదావరిజిల్లా (ప్యాకేజిపథకం) | | | |
| మొదటి (సాళవా) పంట | 20 | 20 | 20 |
| రెండవ (దాళవా) పంట | 40 | 20 | 20 |
| తెలంగాణా ప్రాంతము: | | | |
| "చల్కా" నేలలు అ॥ | 60 | 30 | .... |
| త॥ | 45 | 22 5 | .... |
| ఇతర నేలలు అ॥ | 60 | 45 | .... |
| త॥ | 45 | 30 | .... |
| వర్షాధారపు పంట | 20 | 20 | .... |

### నూతన సాగు పద్ధతులు

నేలలనుబట్టి, ఆ ప్రాంతపు ఇతర పరిస్థితులనుబట్టి సాగు పద్ధతులు మారుతుంటాయి. "కోస్తా ప్రాంతంలోనూ, దక్షిణాంధ్ర దేశములోనూ వరినారు పెంచి, ఆ నారుని నాటుతారు. కాని తెలంగాణాలో కొద్ది కాలపు పంటలగాయితే వరిత్తనాలను తిన్నగా పొలంలోకి చల్లివేస్తారు.

సాధారణముగా నయితే మామూలు నేలలలో ఒక్కొక్క పాదునకు రెండు లేక మూడు మొక్కల చొప్పున, అటు లేక ఏడేసి అంగుళముల దూరముతో నాటవచ్చును. నేల యొక్క సారమునుబట్టి- నారు మొక్కల వరుసలలో పాటించవలసిన దూరములు క్రింద వివరించబడినవి:

| | వరుసలోపాదుకు ఒక్కొక్క | వరుసకూ వరుసకూ మధ్య దూరం | పాదుకు మధ్య దూరం | నారు మొక్కలసంఖ్య |
|---|---|---|---|---|
| సారవంతమైన నేలలు | 8నుండి 10అం॥లు | నాలుగు అం॥ లు | | 2 లేక 3 |
| ఒకమాదిరి సారము గల నేలలు | 6 నుండి 8అం॥లు | మూడు అం॥లు | | 3 లేక 4 |
| ఇసుక గరుములు, చవిటి నేలలు, నీరు నిలచిపోవు నేలలు, ఆలస్యముగ నాటు నప్పుడు | 6 అం॥లు | మూడు అం॥లు | | 3 లేక 4 |
| రెండవ (దళవా) పంట | 6 అం॥లు | మూడు నుండి నాలుగుఅం॥ లు | | 3 లేక 4 |

కరిని సాళ్ళలో నాటిన తరువాత జపాను పయిపాటు పని ముట్టుతో 15 రోజుల కొకసారి చొప్పున మూడు నాలుగు సార్లు అంతరకృషి చేయుట మంచిది.

### తెగుళ్ళు-చీడపురుగులూ

దాదాపు 30 రకాల తెగుళ్ళు, చీడపురుగులు వరి పంటను తమ పొట్టను పెట్టుకుంటున్నాయి. కాని వాటిలో రెండు మాత్రము ఇటీవల బాగా విజృంభించి వరి పంటను దారుణంగా నాశనం చేస్తున్నాయి. అవి: 1. వరి కాండము తొలుచుపురుగు (తెల్లకంకిపురుగు) 2. కోడు ఈగ.

నాలుగు గ్యాలన్ల నీటిలో ఒక ఔన్సు "ఎండ్రిన్" లేదా "పెరాథియాను" మందును కలిపి మడిలో వుండగానే నారు మొక్కల మీద ఒక్కసారి నాటిన తర్వాత కుదురు తొడగడానికి ముందుగా రెండు మూడు సారు॥ చల్లిన యెడల "కాండము తొలుచు పురుగు" ను అరికట్టవచ్చును. ఈ విధంగా "కోడు ఈగ" ను నివారించడానికి ఉపాయమేదీలేదు. కాని కాండము తొలుచు పురుగునూ, కోడు ఈగనూ- నిరోధించే శక్తిగల వరి రకాలను సృష్టించడానికి కృషి జరుగుతూంది.

ఆంధ్రదేశములో వరి పంటను ఎక్కువగా పాడుచేసేది "అగ్గి తెగులు" [మెడవిరుపు తెగులు]. సాధారణంగా ఈ తెగులు నెల్లూరు చిత్తూరు, కడప జిల్లాలలో ఒక్కసారి పెట్టున అంటు వ్యాధిలా విజృంభిస్తుంటుంది. ఇటీవలనే డెల్టా ప్రాంతంలో రెండవ పంటమీద ఈ తెగులు కొద్ది కొద్దిగా కనిపిస్తున్నది. ఈ తెగులు నరికట్టాలంటే- దానిని నిరోధించుకోగల వరి రకాలను నాటడమే మార్గము.

ఈ అంశం మీద నెల్లూరు వరి పరిశోధనా కేంద్రంలో పరిశోధనలు జరుగుతున్నాయి. 6517, 5352, ఎం. 1834 వంటి రకాలు అగ్గితెగులును నిరోధించుకోగల లక్షణాలను సూచిస్తున్నాయి.

### ముందడుగు

మంచి విత్తనాలు, మేలు రకాలు, సరయిన ఎరువులు, నూతన సాగుపద్ధతులు, పరిశోధనల ద్వారా సమస్యా పరిష్కారాలు- ఇట్లా అన్ని రంగాలలో మా గతపదేళ్ళలో జరిగినయత్నాల వల్ల ఆంధ్ర రాష్ట్రంలో ఎకరా సగటు దిగుబడి 787 పౌనుల నుండి 1105 పౌనులకు పెరిగింది. మెట్ట వరిసాగు కూడా వుండడంచేత సగటు దిగుబడి 1105 పౌనులే [ఎకరాకు] అని తేలుతుంది కాని ఇంతకు రెండింతలు పండించిన రైతులు ఎందరో వున్నారు. నీటి వసతి బాగా వున్న డెల్టా ప్రాంతములో నయితే బాగా ఎరువులు వేసి మొదటి పంటలో ఎకరాకు 3000 నుండి 4000 పౌనులు, రెండవ పంటలో ఎకరాకు 2000నుండి 2500 పౌనుల దిగుబడిని అవలీలగా సాధించారు. ఇంకా ఎక్కువ సాధించనున్నారు.

ఆంధ్ర దేశము 76 లక్షల ఎకరాల విస్తీర్ణము [ఆంధ్ర రాష్ట్రములో సాగు కిందవున్న మొత్తం భూమిలో నాలుగవ వంతు] లో 34 లక్షల టన్నుల వరి ధాన్యాన్ని పండిస్తుంది. ఆంధ్ర దేశము, తాను తిని- చుట్టు ప్రక్కల రాష్ట్రాలకు ఏటా 36 కోట్ల రూపాయ విలువ చేసే ఎనిమిది లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేస్తుంది. అందుకనే మన రాష్ట్రము దక్షిణ దేశ ధాన్యాగారమయింది. బంగారానికి సువాసన వచ్చినట్లుగా ఆంధ్ర రాష్ట్రపు ప్రకృతి సంపదకు తోడు ఆంధ్ర రయితుల కృషి వున్నది. అతి త్వరలో మన రాష్ట్రము యావద్భారత దేశానికి ధాన్యాగారమయి తీరుతుంది.

# అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు

## 1964 నవంబరు 14నుంచీ 21 వరకూ

న్యూఢిల్లీ, జూలై 28

నవమ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలను 1964 నవంబరు 14 నుంచీ 21వరకూ న్యూఢిల్లీలోని రాల్‌కోరా ఉద్యానాలలో నిర్వహించడానికి భారతప్రభుత్వము నిర్ణయించింది.

జాతీయ ప్రాముఖ్యముగల యీ ఉత్సవాలపట్ల విశేష శ్రద్ధానక్తులు కన్పరిచిన కీ॥శే॥ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన యీపండు ఈఉత్సవాలు ప్రారంభ మౌతాయి. ఈ ఉత్సవాలలో పాల్గొనే వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులనుంచి కొందరిని ఎంచుకుని జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిత్వము, ఆయన సాధించిన విజయాలను గురించి జరిగే గోష్ఠిలో పాల్గొనమంటారు.

భారత విశ్వవిద్యాలయాలలో చదువుకుంటున్న విదేశవిద్యార్థులలో కొందరిని ఈ ఉత్సవాలకు ఆహ్వానిస్తారు.

సుమారు 40 లేక 50విశ్వవిద్యాలయాలకు చెందిన 800నుంచి 900మంది విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

....—

## దేవరకొండ సమితి అధ్యక్షునికి సన్మానం

దేవరకొండ, జులై, 28

దేవరకొండ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ జి నారాయణ రెడ్డి రాష్ట్రోపా



## హైదరాబాద్-ఎ

బుధవారం జులై 29

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 సం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు) 7-30 రాధాజయలక్ష్మి 7-45పాండురంగవరాలు: సితార్ 8-00 ఆం-వా, 8-15 లలిత సంగీతం 8-30 వాసాదృనాథం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ)12-15 హైదరాబాద్ బి వలె 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే), 1-00 మహిళా సమాజం 1-30 పాండురంగ వరాలు: సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశము, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 అదాన్ ప్రదాన్ (హిందీ) ప్రసంగం నరసింగరావు మాన్యీ 7-30 హైదరాబాద్ బి వలె 8-00 విషాదరేఖలు నాటిక రచన: రావూరి సత్యనారాయణరావు 8-30 శాస్త్రీయసంగీతం 8-55 వస్తుతాంశం 9-00ఆం-వా, 9-15 ఉ-వా 9-30(ఢిల్లీనుండి కిలే), 9-45 నాటిక (ఉర్దూ) 10-15 పాండురంగ వరాసి సితారు 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

## హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

## విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (89 42 మీ (8355 కిలోసై) (హైదరాబాద్ మాతమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాతమే)

మ॥ 11-45 కె, ఎ. అన్నామలై చెట్టియారు 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. బాలాంబ 2-30 ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30వాద్యబృందము నిలయవిద్వాంసులు 8-00 హైదరాబాదు ఎవలె 8-45 వాసా పద్మనాభం 8-55 హైదరాబాద్ ఎవలె,9-15 ఆంగ్లంలో 9-25 విరామసంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 ఎస్. బాలాంబ 10-30 హైదరాబాద్ ఎవలె 10-35 ప్రసార సమాప్తి.

## హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి [కిలే]

## విజయవాడ

357.1 మీ [840 కిలోసై]

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాదునుండికిలే) 6-55 సూక్తి సుధ వళి 7-00 తె-వా, 7-15 వకుళరంగం 7-30 ద్వారం రమణికుమారి 8-00 ఆం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాదునుండి కిలే) 8-30 హైదరాబాదువలె9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము విశేషాలు, కబుర్లు 1-00 మహిళా సమాజము (హైదరాబాదు నుండి కిలే), 1-30 గానసుధ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్తుతాంశము (హైదరాబాదు నుండి కిలే 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము ,7-30"హిందీ సాహిత్యకో మువల్ మాన్ కవియోంకిదేన్" ప్రసంగం (హిందీ) పి సత్యనారాయణ "భాను" 7-45 ఫిల్మ్ సంగీతం 8-00 నాటిక(హైదరాబాద్ నుండికిలే, 8-30 రాగరసం8-55 వస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో 9-35 ఆరామసంగీతం 9-30 విల్లినుండికిలే), 9-45 లలిత సంగీతం ఢిసీత, ఎ. సత్యవతి 10-00 ద్వారం. (రమణకుమారి 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

## విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి [కిలే]


పెండ్లికన్నముందు

పెండ్లితరువాత నైపమీ కెట్టికారణమువల్ల నైనస్త్రీ పురుషసంబంధములైన గుప్తరోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రా॥ తి 9

కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

నెర్వొటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది.

8 కాప్సుల్ పీపా రు. 5-75

పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

విద్యాశాఖవారి నూతన పాఠ్య ప్రణాళిక ననుసరించి ఇప్పుడే ప్రచురింపబడినవి.

వ్యాన్‌గార్డ్ ఇంగ్లీషు రీడర్స్

3, 4, 5 తరగతులకు

ప్రాథమిక పాఠశాలలు, పంచాయతి సమితులు కావలసిన ప్రతులకు మాకు వ్రాయగలరు.

శ్రీ సరస్వతీ బుక్ డిపో

హైదరాబాదు-2 మరియు వరంగల్


# ఆగస్టు 20న హోం మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జులై 28

భారత-పాకిస్తాన్ దేశాల హోంమంత్రులు ఆగస్టు 20వ తేదీన రావల్పిండిలో సమావేశమవుతారు.

మత కలహాలు విజృంభించినప్పటి నుండి అల్పవర్గాల సమస్యను చర్చించడానికిగాను ఉభయ దేశాల మధ్య రెండవసారి చర్చలు జరుగనున్నాయి. శ్రీ గుల్జారీలాల్ నందా సూచన ప్రకారం ఏప్రిల్ నెలలో తొలి సమావేశం న్యూఢిల్లీలో జరిగినది. అటుతే మొదట శ్రీ నందా సూచన పట్ల పాకిస్తాన్ వైఖరిలో మార్పు కాన్పించలేదు. రాష్ట్రపతి పాకిస్తాన్ అధ్యక్షుడికి విజ్ఞప్తిచేసిన అనంతరమే ఆ సమావేశం జరిగినది.

గత సమావేశం పరిసమాప్తమైనప్పుడు, మే నెలలో రావల్పిండిలో హోంమంత్రుల సమావేశం తిరిగి జరపడానికి నిర్ణయం గైకొనబడినది.

లండన్‌లో జరిగిన కామన్ వెల్త్ ప్రధానుల సమావేశంలో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి తిరిగి సమావేశాన్ని యేర్పాటుచేసే విషయాన్ని లేవదీసినంతవరకూ పాకిస్తాన్ ఎట్టి చర్యలు గైకొనలేదు.

న్యూఢిల్లీలో సమావేశం జరిగినప్పుడు కుదుర్చుకున్న ఒప్పందాల అమలునుగూర్చి సమీక్షించడం రావల్పిండి చర్చల ప్రధానోద్దేశ్యాల్లో ఒకటి. ఆ ఒప్పందాలను పాకిస్తాన్ సంపూర్ణంగా అమలు పర్చలేదని ఇండియా భావిస్తున్నది.

రానున్న సమావేశంలో అస్సాంలోనికి చొచ్చుకవచ్చిన పాకిస్తానీల సమస్య గురించి చర్చించబడుతుంది.

## వ్యవసాయంలో సాంకేతిక అభివృద్ధి

దేశ ఆహార అవసరాల పూర్తిచేయడానికి ఆవశ్యకమని శ్రీ మెహతా

న్యూఢిల్లీ, జులై 28

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మెన్ అశోక్ మెహతా, భారతీయ రైతు ఆధునిక వ్యవసాయ విధానాలను అనుసరించాలని, ఎరువులు క్రిమిసంహారకాలను వాడాలని అయితే ఇవి వారికి అందుబాటులో ఉండాలని కోరారు.

అధికోత్పత్తికి రసాయనిక ఎరువులు క్రిమిసంహారకాల వాడకం అవసరమని పారిశ్రామికాభివృద్ధివల్లకలిగే సౌకర్యాలను గూడా మనం వినియోగించుకోవాలని శ్రీ మెహతా సూచించారు.

శ్రీ మెహతా ఉత్పత్తి సమితుల సమావేశానికి నేడు ప్రారంభోత్సవం చేశారు. వ్యవసాయఉత్పత్తి పెంచించడానికి కేవలం సాంప్రదాయంగా అనుసరిస్తున్న పద్ధతులు చాలవన్నారు. వ్యవసాయంలో సాంకేతిక విప్లవాన్ని తేవాలని అప్పుడే మనం దేశ ఆహార అవసరాలు తీర్చుకొనగలమన్నారు.

.....

## మాదన్నపేట మాధ్యమిక పాఠశాల విద్యార్థి సంఘం

హైదరాబాదు, జులై 28

1964--65 విద్యార్థి సంఘ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. కృష్ణ పర్యవేక్షణలో నేడు జరిగినవి. ఈ దిగువవారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు: కె. సదాశివరెడ్డి, డి. శారదాంబ ఉపాధ్యక్షురాలు, కె. సూర్యకళ కార్యదర్శి.

శ్రీ డి సోమవాధరావు విద్యార్థి సంఘ సలహాదారుగా ఎన్నికైనారు.

—....

## డా॥ విక్రంసింగ్

న్యూఢిల్లీ, జులై 28

ఈయేడు ఆగస్టు 21న ఒట్టావా నగరములో ప్రారంభము కానున్న తృతీయ కామన్వెల్తువిద్యామహాసభకు కార్యదర్శులలో ఒకరుగా పనిచేయటానికిగాను కామన్వెల్తు విద్యా అనుసంధాన సంఘము, విద్యామంత్రిత్వశాఖ ఉప విద్యా సలహాదారుడు డాక్టరు విక్రం సింగును ప్రత్యేకముగా ఆహ్వానించింది. ఈ తృతీయ కామన్వెల్తు విద్యా మహాసభ సెప్టెంబరు 4 వరకు జరుగుతుంది.

ఆగస్టు మొదటివారములో డా॥ విక్రం సింగు ఒట్టావాకు బయలుదేరి వెళ్ళుతారు.

## బ్రస్సెల్స్‌లో ఆహార సరుకుల సంత

పాల్గొనడానికి భారతదేశం నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 28

బ్రస్సెల్స్ బెల్జియంలో ఈ సంవత్సరం అక్టోబరు 10వ తేదీ నుంచి 25 వరకూ జరిగే ఆహార గృహ పరికరాల 35వ వాణిజ్య సంతలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఏటేటా జరిగే యీ సంతలో యూరప్‌లోని అనేక దేశాలవారు తదితరులు పాల్గొంటున్నారు.

మన దేశంలోని ఆహారపదార్థాలు, గృహ పరికరాలు బెల్జియంకు, దాని పొరుగు దేశాలకూ ఎగుమతులను పెంపొందించడానికి ఆసంత విశేషంగా తోడ్పడుతున్నది.

డబ్బాలలో నిలవచేసిన పళ్ళు, కాయగూరలు, పళ్ళ రసాలు, మాంసం, చేపలు, టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, పొగాకు, సిగరెట్లు, ముక్కుపొడి, వంట పాత్రలు, పళ్ళ రసాలు తీసే సాధనాలు, కుట్టు యంత్రాలు, ప్లాస్టికు వస్తువులు, కుళ్ళర్లు, అల్యూమినియం పాత్రలు, మొదలైనవి ఆ ప్రదర్శనానికి పంపుతున్నారు. ఆ ప్రదర్శనంలో పాల్గొనదల్చినవారు యితర వివరాలకు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాయాలి. డైరెక్టరు ఆఫ్ ఎగ్జిబిషన్సు, మినిస్ట్రీ ఆఫ్ కామర్సు, న్యూఢిల్లీ లేక ప్రాంతీయ ఎగుమతుల పెంపుదలమండళ్ళ కార్యాలయాలకు వ్రాయాలి.

.....

## మైకెల్ స్కాట్‌ను నాగరాష్ట్రం నుండి బహిష్కరించాలి

విశురామ్ మెధి ప్రకటన

నౌగాంగ్, జులై 28

నాగాలాండ్ నుండి రెవరెండ్ మైకెల్ స్కాట్‌ను బహిష్కరించాలని మద్రాస్ మాజీ గవర్నరు విష్ణురామ్ మెధి కోరారు.

నౌగాంగ్ ప్రజలు మరియు జిల్లా జర్నలిస్టుల సంఘం వీరి గౌరవార్థం ఏర్పరచిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ నాగాలాండ్‌లో రెవరెండ్ స్కాట్ చర్యలు దేశరక్షణకు భద్రతకు భంగకరంగా ఉన్నాయన్నారు శ్రీ మెధి.

అస్సాం రాష్ట్రం ఎదుర్కొంటున్న వివిధ సమస్యల ప్రస్తావిస్తూ దీనికి పాకిస్తానీలు చైనీయుల బెడద నాగదుడగుబీడ ఉన్నదని నాగవిద్రోహులు చైనీయులు మరియు పాకిస్తానీలతో కుమక్కు అవుతున్నారని వీరన్నారు.

.....

## గడ్డిని తోసే తేలిక యంత్రం

లండన్, జులై 28

పచ్చిక బీళ్ళను చక్కగా కొయ్యడానికి ఉపయోగపడే గిరగిరా తిరిగే తేలిక యంత్రాన్ని లండన్‌లోని ఫాఫెర్ బదర్స్ లిమిటెడ్ రూపొందించినది. ఈ యంత్రం చెట్ల మొదళ్ళలోకి వెళ్ళి కలుపు మొక్కల వంటి వాటిని కోసేస్తుంది. ఇటువంటి యంత్రాలలో ఇదే చిన్నది. అవసరమైన మార్పులు చేసుకొనేందుకు యంత్రముతోపాటు, రెండు విడి చక్రాలు కూడా సప్లయ్ అవుతవి.

## ఢిల్లీలో జనసంఘ కార్యకర్తల సత్యాగ్రహం

న్యూఢిల్లీ, జులై 28

ధరలను ఆదుపులో పెట్టడములో ప్రభుత్వ వైఫల్యానికి నిరసన తెలుపుతూ సుమారు ఆరువందల మంది జనసంఘ కార్యకర్తలు 24గంటల నిరసన ప్రదర్శాన్ని ప్రారంభించారు.

ఢిల్లీ జనసంఘం అధ్యక్షుడు 24 మంది కార్యకర్తలతో కర్నాట్ పాలెములో ఉపవాస ప్రదర్శాన్ని ప్రారంభించారు.

జనసంఘ కార్యదర్శి శ్రీ కేదారునాథ్ సహాణ ఇక్కడొక సమావేశములో ప్రసంగిస్తూ 30రోజులు నిరసన వ్రతం ఉద్యమంలో తొలి ఘట్టమని 2వ ఘట్టం ప్రత్యక్ష చర్యల రూపంలో ప్రారంభం కాగలదని తెలియజేశారు.

## తిరుపతి మంచినీటి అవసరాలు

కల్యాణి రిజర్వాయరు స్కీము చేపట్టాల్సిన ఆవశ్యకత

తిరుపతి, జులై 28

తిరుపతిలో పలుకళాశాలల తెరుస్తుండటం విశ్వవిద్యాలయ కేంద్రం కావడము అసంఖ్యాకముగా ఎప్పుడూ వస్తుండే యాత్రికుల వల్ల మంచినీటి అవసరం పెరిగిపోతున్నదని అందువల్ల రు.170లక్షల వ్యయంతో కూడుకున్న కల్యాణిరిజర్వాయరు స్కీమును వెంటనే చేపట్టాల్సిన అవసర ఉన్నదని మున్సిపల్ వ్యవహారాలు దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటామయ్య తెలిపారు.

శ్రీ వెంకటామయ్య ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును తిరుపతి దేవస్థానము, మున్సిపాలిటీ మరియు విశ్వవిద్యాలయం కలసి చేపట్టుతాయని వీనికి వరుసగా 16లక్షల గ్యాలన్లు 32 లక్షల గ్యాలన్లు 10లక్షల గ్యాలన్ల నీరు అవసరమని సూచించారు

రు.40 లక్షల ఖర్చుతో నిర్మింపబడిన గోగర్భం రిజర్వాయరు తిరుపతి నీటిఅవసరాల ప్రస్తుతం తీర్చగలుగడం లేదు. ఇదే విధంగా తిరుపతి విశ్వవిద్యాలయంవారు కట్టిఉన్న నీటిసరఫరా వ్యవస్థ వారి అవసరాల పూర్తి చేయగలుగడంలేదు.

.....

## కమ్యూనిస్టుపార్టీలోని ఇరువర్గాల ఘర్షణ

ఇద్దరికి గాయాలు

అలహాబాద్, జులై 28

జిల్లాకమ్యూనిస్టుపార్టీలోని రెండు వర్గాలవారు ఘర్షణ పడటము వల్ల ఇద్దరు గాయపడినారు. జిల్లాకమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని ఆక్రమించుకోవడానికై ఈ ఇరువర్గాల ఘర్షణ విడినవి. ఈ సమాచారము అందగానే పోలీసులు వచ్చి పరిస్థితుల అదుపు చేశారు.

—....

## భారత టెలిఫోన్ పరిశ్రమలు

న్యూఢిల్లీ, జులై 28

1963-64 ఆర్థికసంవత్సరములో బెంగుళూరులోని భారత టెలిఫోన్ పరిశ్రమలు లిమిటెడ్ తయారు చేసిన వస్తువుల విక్రయాలు, రూ.9కోట్లకు మించాయి. కిందటేడు కన్న (1962-63) యిది రూ.1న్నరకోట్లు అధికమని అంచనా. భారతదేశానికి స్వాతంత్ర్యం సమకూరిన తర్వాత పబ్లికురంగంలో యేర్పాటైన అతి పురాతన పారిశ్రామిక సంస్థ అయినట్టి ఈ భారత టెలిఫోన్ పరిశ్రమలు పని చేస్తున్న పద్ధతిని యిటీవల సమీక్షించగా ఈ విషయం తెలిసింది.

భారత టెలిఫోన్ పరిశ్రమలు టెలిఫోన్లనూ, టెలికమ్యూనికేషన్ పరికరాలనూ తయారు చేస్తున్నది. దేశములో అవసరాలను తీర్చటమే గాకుండా ఈసంస్థ ఈపరికరాలను విదేశాలకు ఎగుమతి చేయటానికి మార్కెట్లకోసం అన్వేషిస్తున్నది. ఈ యేడు సింహళం, నేపాల్, ఉగాండా ఈజిప్టు, సింగపూరు, మలేషియాకు రూ.5.6లక్షలు ఖరీదుచేసే పరికరాలను సప్లయిచేసింది. వాడకందారులు తనికీ చేసుకోటానికి రూ 3.45లక్షలు ఖరీదు చేసే పరికరాలు సిద్ధముగా వున్నాయి. భారతదేశంలోనూ, విదేశాలలోనూ జరిగిన అనేక అంతర్జాతీయ ప్రదర్శనాలలో భారత టెలిఫోన్ పరిశ్రమలు పాల్గొన్నవి. ఈ యేడు దీనిలో క్రొత్త వస్తువులను చాలావాటిని తయారుచేయటం ఆరంభించారు.

కార్మికులు చొరవ తీసుకొని క్రొత్త భావాలను సూచించేట్లుగా వారిని ప్రోత్సహించటానికి భారత టెలిఫోన్ పరిశ్రమలలో కొన్నేళ్ళ నుంచి ఒక పథకాన్ని అమలుపరుస్తున్నారు. ఈ పథకం సంతృప్తికరముగా పనిచేసింది. ఉద్యోగులు చాలా సూచనలు చేశారు. ఉద్యోగులు చేసిన 116 సూచనలను ఈయేడు సమ్మతించారు ఉద్యోగులకు రూ 3,715 బహుమతులుగా యిచ్చారు.

## అటవీ శాఖ మినిస్టీరియల్ సిబ్బంది

డిపార్టుమెంటల్ టెస్టు ఫలితాలు

హైదరాబాద్, జులై 28

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 1964 జూన్ నెలలో నిర్వహించిన డిపార్టుమెంటల్ టెస్టుల ప్రథమ భాగం లేదా ప్రథమ, ద్వితీయ భాగాలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు దిగువ ఇవ్వబడినవి:-

ప్రథమ భాగం రిజిస్టరు నెంబర్లు:- 52 58 133 195 505 912 913 1260 1261 1512 2180.

ద్వితీయ భాగం రిజిస్టరు నెంబర్లు:- 52 53 133 145 912 1260 1261 1629.


మనోహర్

సికింద్రాబాద్

నేడు, రేపు

ఉ॥ 11 గం. ప్రత్యేక ఆట:

మదనకామరాజు కథ (తెలుగు)

తా. కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభం.

51 వ వారం!

బసంత్- హైదరాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30


## మూడుకోమింటాంగ్ విమానాల పతనం

తైపే, జులై 28

దక్షిణ ఫార్మోసాలో శిక్షణ ఇస్తూ పున్న మూడు కోమింటాంగ్ తైవానీ విమానాలు పర్వత భాగానికి తగిలి కూలి పడిపోయినవి. ఈవిమానాలలో మొత్తం ఆర్గురు తైవానీకులు తప్ప మిగతావారు ఎవరూలేరు.


31-7-64 శుక్రవారం 12-30కు విడుదల

ఇద్దరు సోదరులు తమకు తెలియకుండా పోరాటం జరిపినగాథా చిత్రం.

హాన్సా ఫిల్మ్స్:

ఆవారా అబ్దుల్లా

తా: దారాసింగ్, చంద్రశేఖర్, ప్రవీణ్ చౌదరి, భగవాన్, హెలెన్. 4వ ప్రపంచ మల్లయుద్ధ యోధుడు,

దర్శకత్వం: తారాహరీష్. సంగీతం: ఎన్. దత్తా.

బసంత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

-శ్రీ సాయిబాబా ఫిల్మ్స్ రిలీజ్.

8వ సంయుక్త వారం!

అశ్వరాజ పిక్చర్స్:

శ్రీ సత్యనారాయణ మాహాత్మ్యం (తెలుగు)

ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

లక్ష్మి వరంగల్ మోహన్ నిజామాబాద్

నేటిరాత్రి నేటిరాత్రి

జీపీ ఫిల్మ్స్:

బాఘి షహజాద

దర్శకత్వం: మారుతి. సంగీతం: బిపిన్.

తా: కిషోర్ కుమార్, కుమ్ కుమ్, అన్వర్ ఇందిర, మధుమతి.

లిబర్టీ బషీర్‌బాగ్, హై' ప్రకాష్ మంగల్ హాట్, హై' మనోహర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆటల సమయములలో మాత్రమే అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

కోడూరి కౌసల్యాదేవి ప్రసిద్ధ నవల "చక్రభ్రమణం" ఆధారంగా నిర్మించిన మహోజ్వల సాంఘిక చిత్రం.

దీపక్: హైదరాబాద్ అంజలి: సికిందరాబాద్



డాక్టర్ చక్రవర్తి

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-15

అమృతాంజనం వాడి

శీఘ్రంగా నివారణ పొందండి.

స్థానికంగా ఉండే బాధను నివారించుకోడానికి ఊరికే మందులు ఎందుకు పుచ్చుకుంటారు? నొప్పిఉన్న చోటుమీద అమృతాంజన్ రాసి అమోఘంగా శీఘ్రంగా నివారణను పొందండి. ఏ అపాయం లేకుండా కండరాల నొప్పులకు, తల నొప్పికి, బెణుకులకు ఇంకా కీళ్ల నొప్పులకు అమోఘంగా గుణమిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. అమృతాంజన్ గుండెజలుబుకే కాక సాధారణ జలుబులకు కూడా మంచి మందు. కొంచెంకొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబాని కంతాకలిపి నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధినిపొందిన నమ్మకమైన గృహఔషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JWT/AM/2814

## ప్రకటన

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

### వాహనముల అమ్మకం

"యథాస్థితిలో వున్న" పద్ధతిపై 54 ఆల్విన్ C×9 వాహనములు మరియు కొన్ని నార్టన్ మోటార్ సైకిళ్ళు అమ్మకమునకు గలవు. కొనదలచేవారు 1964 ఆగస్టు 15 నుండి వాహనముల తనిఖీచేసుకోవచ్చును. ఈ రెండు విధములైన వాహనములకు కొన్ని విడిభాగములు కూడా లభించును. అట్టి వాటి వివరములు సంప్రదింపులపై లభించును.

ఖాళీ టెండర్ ఫారములు పర్చేజ్ ఆఫీసర్ (జనరల్) ముషీరాబాద్ హైదరాబాద్ నుండి 1964 సెప్టెంబర్ 10 తేది వరకు రు. 5/- చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు పైవారికే 15-9-1964 సా॥ 14-30 గం॥ వరకు స్వీకరించబడి అట్టి వాటిని అదేరోజు సా॥ 15-0 గం॥ తెరువబడును. టెండర్‌దార్లు లేక వారి ప్రతినిధులు టెండర్లు తెరచే సమయమున హాజరుకావచ్చును.

ముషీరాబాద్, హైదరాబాద్ - (ఆం.ప్ర.) } వి. పి. రామారావు బి.ఎ.ఎస్. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.



**31-7-64 శుక్రవారం మ॥ 12-15 కు**

**ప్రారంభం**

ఫిలిమ్‌యుగ్స్

# ఆయా మిలన్‌కి బేల

(ఈస్ట్‌మన్ కలర్)

తా: సైరాబాను, రాజేంద్రకుమార్, ధర్మేంద్ర, నజీర్‌హుస్సేన్, శశికళ, సుందర్.

దర్శకత్వం: మోహన్‌కుమార్ — సంగీతం: శంకర్ జైకిషన్

**జమ్‌ఖుద్ మహల్** (పూర్తి ఏర్‌కండిషన్డు) హైద్రాబాద్
ఉ॥ 12-30 నుండి 1-30
సా॥ 5-30 నుండి 6-30 గం॥ కు
రు. 2-0, 2-50 తరగతులకు
అడ్వాన్సు బుకింగ్.

**మినర్వా** సికింద్రాబాద్
ఉన్నత తరగతులకు
ఆటల సమయములలో
అడ్వాన్సు బుకింగ్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు:
మ॥ 12-15, 3-15, 6-15, 9-30

మరియు హబీబ్ టాకీస్ - నాందేడ్

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.



**31-7-64 శుక్రవారం ఉ॥ 11-00కు**

**గొప్ప విడుదల**

ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయ వైదుష్యం మరొకసారి ప్రదర్శించిన మనోహర వినోద సంగీత నృత్యమయమైన అద్భుత జానపద గాథ.

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి:

# *అగ్గిపిడుగు*

నిర్మాత మరియు దర్శకుడు: విఠలాచార్య. — సంగీతం: రాజన్-నాగేంద్ర.

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రాజనాల, నాగయ్య, ముక్కామల, రాజశ్రీ, అన్నపూర్ణ, జానకి.

**సాగర్** హైద్రాబాద్ — **అలంకార్** సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ 11-00, 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ - వరంగల్.

—ఫిల్మ్ రిలీజ్.

## అమెరికాలో క్రీడా ప్రమాణాలు

రాబర్టు కెన్నడీ హెచ్చరిక

అంతర్జాతీయ ఆటలపోటీలలోనూ, ఒలింపిక్ క్రీడోత్సవాలలోనూ అమెరికా స్థాయి నానాటికీ తీసికట్టుగా వుండటం పట్ల యు- ఎస్. అటార్నీ జనరల్ శ్రీ రాబర్టు కెన్నడీ ఆందోళన ప్రకటించారు. క్రీడా సమాచారం అందజేసే ఒక పత్రికకు వ్రాసిన వ్యాసంలో శ్రీ కెన్నడీ, అవాంఛనీయమయిన ఈ పరిస్థితిని తక్షణమే అరికట్టవలసిన అవసరము ఎంతైనా వున్నదని హెచ్చరించారు కూడా. గత నాలుగు ఒలంపిక్ పోటీలలో అమెరికా ఎన్నెన్ని పతకాలు గెలుచుకున్నదీ ఆయన తెలియజేశారు.

1948వ సంవత్సరములో జరిగిన ఒలంపిక్ క్రీడోత్సవాలలో అమెరికా మొత్తం 82 పతకాలను పొందగా 1952వ సంవత్సరంలో జరిగిన ఉత్సవాలలో 76 పతకాలను, 1956వ సంవత్సరములో జరిగిన ఉత్సవాలలో 74 పతకాలను, 1960వ సంవత్సరములో జరిగిన ఉత్సవాలలో 73 పతకాలను పొందింది.

అంతర్జాతీయ ఆటల పోటీలలో అమెరికా గెలుచుకున్న పతకాల సంఖ్య క్రమంగా తగ్గుతూ పోగా రష్యా సాధించిన పతకాల సంఖ్య మాత్రం ప్రతిసారీ పెరుగుతూ వచ్చింది. 1948వ సంవత్సరంలో జరిగిన ఒలంపిక్సులో 69 పతకాలను మాత్రం పొందిన రష్యా క్రీందటి సారి 103 పతకాలను గెలుపొందగలిగింది.

అమెరికాలో శీఘ్రంగా క్రీడా ప్రమాణాలను పెంపొందించడానికి గాను ఔత్సాహిక క్రీడా సంస్థలను ప్రోత్సహించే కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టాలని శ్రీ రాబర్టు కెన్నడీ సూచించారు.

### హైదరాబాదు జట్టుకు పటౌడీ ప్రాతినిధ్యం

శ్రీ మన్సూర్ అలీ ఉరఫ్ పటౌడీ నవాబు, ఈ సంవత్సరం రంజీ ట్రాఫీ పోటీలలో హైదరాబాదు జట్టులో ఆడనున్నట్లు తెలుస్తున్నది. గత సంవత్సరం ఆయన ఢిల్లీజట్టుకు నాయకత్వం వహించారు- ఈ సంవత్సరం భారత-ఇంగ్లాండ్ జట్టుకు జరిగినఐదుటెస్టులలోనూ ఆయన మన జట్టుకు సారథ్యము వహించారు. శ్రీ పటౌడీ హైదరాబాదుజట్టులో ఆడడానికి వీలుగా రంజీ ట్రాఫీనిబంధనలను సవరించినట్లుకూడా తెలుస్తున్నది. ఇటీవల జరిగిన హైదరాబాదు అసోసియేషను లీగ్ పోటీలలో శ్రీ పటౌడీ మారేడ్‌పల్లి క్రికెట్‌క్లబ్ జట్టులో ఆడారుకూడా.

శ్రీ పటౌడీ ఈ నిర్ణయాన్నిగూర్చి తమకు ఏమీ తెలియజేయనట్లు ఢిల్లీ క్రికెట్ సంఘ కార్యదర్శి శ్రీ రామ్ ప్రకాశ్ మిశ్రా తెలిపారు. శ్రీ పటౌడీ హైదరాబాదు తరపునకే ఆడేపక్షంలో ఢిల్లీకి శ్రీ ఎం. ఎం. సూద్ కానీ విజయమెహ్రోత్రానీ నాయకత్వం వహిస్తారు.

### హన్మంతరావు, హయాత్‌లకు పతకద్వయం

ఆల్ సెయింట్స్ టేబిల్ టెన్నిస్ అయిదవ వార్షిక టోర్నమెంటులో శ్రీయుతులు ఎం. వి. హన్మంతరావు పాకట్ హయాత్‌లు చెరి రెండు టైటిల్సు గెలుచుకున్నారు.

పురుషుల సింగిల్స్‌లో శ్రీ ఎం.వి హన్మంతరావు ఆజాను 21-16, 21-18, 20-22, 21-18 స్కోరుతో ఓడించారు. ఆయన శ్రీ ఎస్. హసనుతో కలిసి శ్రీయుతులు అలీ, పంయాతీలను 22-20, 21-17, 17-21, 15-21, 21-17 స్కోరులో ఓడించి డబుల్స్ టైటిల్ కూడా గెలుచుకున్నారు.

శ్రీ పాకట్ హయాత్, జూనియరు సింగిల్స్‌లో కాసిం అలీని 14-21, 21-18, 16-24, 21-17, 21-12 స్కోరులో ఓడించి ఛాంపియన్ షిప్ సాధించారు. డబుల్స్‌లో ఆయన శ్రీ అశోక్ రాజ్‌తోకలిసి ఆడి ఆ టైటిల్ కూడా నిలుపుకున్నారు.

### భారతీయ మల్లులకు న్యూజీలాండు ఆహ్వానం

న్యూజీలాండ్ ఎమెచూర్ రెజ్లింగు యూనియన్, భారతీయమల్లుల జట్లను తమ దేశంలో పర్యటించవలసిందిగా ఆహ్వానించింది.

న్యూజీలాండ్ ఎ.రె సంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. డబ్ల్యు. ఉడ్స్ భారత రెజ్లింగు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సురీందర్‌సింగ్ మజీఠియాకు ఒక లేఖ వ్రాస్తూ భారతీయ మల్లుల బృందం 1965 మేలో తమ దేశం సందర్శించాలనీ, అ జట్టులో 16 మంది మల్లులు ఇద్దరుమేనేజర్లు, ఇద్దరు రెఫిలువుండాలనీ, 16 మంది మల్లులలో సగంమంది సీనియర్లు తక్కినవారు 19 సంవత్సరాలలోపు వయస్సుగలవారు వుండాలనీ సూచించారు.

ఈ సంవత్సరం ఏప్రిల్‌లో న్యూజీలాండ్ మల్లులజట్టు మనదేశంలో పర్యటించిన విషయం పాఠకులకు విదితమే శ్రీ ఉడ్స్ వ్రాసిన లేఖను భారతీయ రెజ్లింగు సమాఖ్య అనుమతి నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నది.

### లాంగ్‌చే ప్రపంచ రికార్డు అధిగమనం

లాస్‌ఏంజిల్స్‌లో అమెరికా,రష్యా క్రీడాకారులకు జరిగిన ఆటల పోటీలలో డల్లస్ లాంగ్ -అరిజోనా- షాట్‌పుట్‌లో నూతన ప్రపంచ ప్రమాణాన్ని స్థాపించారు. ఆయన నెలకొల్పిన కొత్త ప్రమాణం 67 అడుగుల కంటే ఎక్కువ.

శ్రీ లాంగ్ వయస్సు 24 సంవత్సరాలు. 1960 వ సం॥లో జరిగిన ఒలంపిక్స్ ఉత్సవాలలో ఆయన కాంస్య పతకం పొందారు. 1962 వ సం॥లో లాస్‌ఏంజిల్స్‌లోనే జరిగిన ఒక పోటీ సందర్భంలో ఆయన 65 అడుగుల 10న్నర అంగుళాల ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పడం జరిగింది.

### నూతన ప్రమాణాలు

ఫతేమైదానంలో అథ్లెటిక్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పాట్‌పుట్ పోటీలలో యిద్దరు క్రీడాకారులు నూతన ప్రమాణాలు నెలకొల్పారు. ఏ.టి.సి. కేంద్రానికి చెందిన శ్రీ రాజేంద్రసింగ్ 42 అడుగుల 4 అంగుళాల క్రొత్త రికార్డు స్థాపించారు. ఇప్పటి రాష్ట్ర రికార్డు 39 అడుగుల 4 3/4 అంగుళాలు. ఇదే కేంద్రానికి చెందిన శ్రీ ముక్తార్ సింగ్ 41 అడుగుల 4 1/2 అంగుళాలతో ద్వితీయస్థానం పొందారు.

### బార్డోలీ ఫుట్‌బాల్ టోర్నమెంటు

గౌహతిలోనిసెహూ స్టేడియంలో జరుగుతున్న బార్డోలి ట్రాఫీ ఫుట్‌బాల్ టోర్నమెంటులో 37 జట్లు పాల్గొంటున్నాయి. వాటిలో మన నగరానికిచెందినజట్లు రెండువున్నాయి. అవి: హైదరాబాదు పోలీసుజట్టు, సెంట్రల్ రైల్వేస్‌జట్టు, సికింద్రాబాదు-

### ఆంధ్ర టేబిల్ టెన్నిస్ సంఘం

ఇటీవల జరిగిన ఆంధ్ర టేబిల్ టెన్నిస్ సంఘం సర్వసభ్య సమావేశములో నూతన సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ జె. చంద్రమౌళి - అధ్యక్షుడు, శ్రీయుతులు టి. రత్తయ్య, ఎం. సాంబశివరావు, ఎం. ఆర్. సి. అప్పారావు, కె. నాగభూషణరావు జి. వి. నరసింహారావు - ఉపాధ్యక్షులు, శ్రీ వై.ఎస్.ఆర్ పంతులు కార్యదర్శి, శ్రీ జి. సీతాపతిరావు- సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎస్. పానకాలు-కోశాధికారి.

### శ్రీ కిషన్‌లాల్

మలయేషియాలో ఆరువారాల పాటు హాకీఆటగాళ్ళకు శిక్షణఇచ్చేందుకుగాను శ్రీ కిషన్ లాల్‌కు భారత హాకీ సమాఖ్య అనుమతి ఇచ్చింది. భారతదేశం స్వాతంత్ర్యం పొందాక 1948 వ సంవత్సరములో లండన్‌లో జరిగిన ఒలంపిక్ పోటీలలో స్వర్ణపతకము గెలుచుకున్న భారత హాకీజట్టుకు శ్రీ కిషన్‌లాల్ నాయకత్వం వహించారు. ఆయన భారతరైల్వేస్ శిక్షకులు జాతీయసెలక్షన్ కమిటీ మాజీ సభ్యుడు.

### "అశ్లేష"

—

### ప్రమాదం పట్టిచ్చిన దొంగ గడియారాలు

బొంబాయి, జులై 28

దొంగతనంగా దిగుమతి చేయబడిన 484చేతి గడియారాలను పోలీసులు నేడిక్కడ స్వాధీనపరుచుకున్నారు. ఇద్దరు వ్యక్తులు నేటి ఉదయం హార్బరుకు వెలుపల స్కూటరుపయి వెళ్ళుతుండగా పోలీసులు అనుమానించి వెంటాడి వారిని చేజిక్కించుకొనజాలక పోయారు.

ఈలోగా వారు వీధిలోఉన్న ఒక కారుకు తమ స్కూటరు ఢీకొనటంతో దాని నీ, తమ వెంట ఉన్న 484చేతి గడియారాలుగల సంచిని అక్కడే వదిలి పలాయనం చిత్తగించారు. ఈ సామాను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

# కామన్‌వెల్తునుండి విడిపోవాలని అభ్యర్థన

## భారత ప్రతినిధివర్గం వైఖరిపట్ల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకార్యవర్గ సభ్యులతీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, జులై 28

కామన్‌వెల్తునుండి భారత దేశము ఉపసంహరించుకోవాలని నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో పలువురు సభ్యులు అభ్యర్థించారు. ప్రధాన మంత్రి లాల్ బహదూర్‌శాస్త్రి అధ్యక్షత వహించారు.

అఖిలభారత కాంగ్రెసు కమిటీకి లోగడ తానుకావించిన ప్రతిపాదకటనల ప్రతిని సమర్పించవలసినదిగా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిని ఏ॥ సి. సి. ప్రధాన కార్యదర్శి అడిగే అధికారాన్ని కూడాసభ్యులు వారుచేశారు.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశపు ప్రకటనలో భారతపాకిస్తాన్ వివాదాలను ప్రస్తావించడానికి అంగీకరించినందుకు గాను ఆసమావేశానికి హాజరైనభారత ప్రతినిధి వర్గాన్ని విమర్శిస్తూ పార్టీ కార్యదర్శి రఘునాథ్ సింగ్ ఒకప్రకటన జారీచేశారు. అనంతరము తానుకావించిన ప్రకటన ప్రతిని తనకు సమర్పించవలసినదిగా ఏ ఐసిసి ప్రధానకార్యదర్శి శ్రీరాజగోపాలన్ శ్రీ సింగ్‌ను అడిగారు పార్టీ వ్యవహారాల్లో జోక్యము కలిగించుకుంటున్నట్టుగా కార్యవర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు

కార్యవర్గ సభ్యులందరూ, మరియు గుల్జారీలాల్ నందా, శ్రీమతి ఇందిరాగాంధీ కూడా 90 నిమిషాలపాటు సాగిన సమావేశానికిహాజరైనారు.

### టి.టి.కె.వివరణ

కామన్‌వెల్తు సమావేశంలో జరిగిన విషయాల గురించి ఆర్థికమంత్రి టి.టి కృష్ణమాచారి సుదీర్ఘమైన వివరణ కావించినట్టు భావించబడుతున్నది. ప్రకటనలో పాకిస్తాన్ అధ్యక్షుడు మరియు భారత ప్రధానమంత్రులనేహపూర్వక ప్రకటనలను ప్రస్తావించిన ప్రాముఖ్యాన్ని గూర్చి కూడా వివరించినట్టు భావించబడుతున్నది.

### పార్లమెంటులో ప్రతిపక్షం ప్రస్తావించగల భీతి

కామన్‌వెల్తు ప్రకటనగురించి పలువురు సభ్యులు అతితీవ్రంగా విమర్శించారు. పరోక్షంగా అయినప్పటికీ, భారత-పాకిస్తాన్ వివాదాన్ని ఆ ప్రకటనలో ప్రస్తావించడానికి అనుమతించినందుకు విచారాన్ని వ్యక్తపరిచారు సభ్యులు ఈ ప్రస్తావన నాందికాగలదన్న అభిప్రాయాన్ని వారు అభివ్యక్తపరిచారు. ప్రకటనగురించిఒకసమస్యనులేవదీయడం ఎవ్వరికీ ఇష్టం లేకపోయినప్పటికీ, పార్లమెంటులోని ప్రతిపక్ష పార్టీలు లేవదీయవచ్చన్న భీతిని వ్యక్తపరిచారు.

ఆ ప్రకటనకు సంబంధించి ఒక సమస్యను లేవదీయరాదనీ, సభ్యులు ఉద్రేకపడరాదనీ, శ్రీ శాస్త్రి కార్యవర్గానికి సలహాఇచ్చినట్లు భావించబడుతున్నది. ప్రజలను ఆందోళన పరుస్తున్న నిత్యావసర సరుకులవంటి ఇతర ప్రధాన సమస్యలను ఎదుర్కొనడానికి సంసిద్ధంకావాలని హితవునొసగారు. హుటాహుటిన పత్రికల్లో ప్రకటనలు కావించేతత్వానికి పాల్పడరాదని కూడా శ్రీ శాస్త్రి సభ్యులకు ఉద్బోధించినట్లుభావించబడుతున్నది.

అయితే ఈసారి కార్యవర్గము కామన్‌వెల్తు ప్రధానుల సమావేశానికి హాజరైన ప్రతినిధివర్గాన్ని అభినందించకపోవడం, సంప్రదాయము నుండి వైదొలగినట్లు భావించబడుతున్నది. మామూలుగా, ఆప్రతినిధి వర్గానికిఅభినందించడం పరిపాటిగా వస్తూన్నది. వారిని అభినందిస్తూ తీర్మానాలు చేయడమూకదు .....

## శ్రీ బండోజి అంజయ్య అకాల మృతి

మెదకు, జులై 28

శ్రీ బండోజి అంజయ్య ఈనెల 25వ తేదీనాడు హఠాత్తుగా చనిపోయినందులకు మెదకు తాలూకా సువర్ణ కార్మిక సంఘ వారు గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుచున్నారు. శ్రీ అంజయ్య మెదకు తాలూకాలో సువర్ణకారుల ఐక్యపరచి సంఘం ఏర్పరచుటలో చాల కృషిచేశారు. సంఘం యొక్క ప్రథమ అధ్యక్షునిగా సువర్ణకారుల హక్కుల గురించి పోరాడారు. వీరికి అప్పులు ఇప్పించే గురించికూడా పనిచేశారు.


## ప్రకటన

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

### సిటిసర్వీసులకు రేట్ల మార్పు

హైదరాబాద్, వరంగల్, కొత్తగూడెంలలో 1964 ఆగస్టు 1 నుండి అమలుజరుపబడును.

| స్టేజ్ నెంబర్ | ప్రస్తుతం చార్జి | మార్చబడిన చార్జి |
|---|---|---|
| 1 | — | — |
| 2 | 6 | 7 |
| 3 | 6 | 7 |
| 4 | 9 | 10 |
| 5 | 12 | 10 |
| 6 | 16 | 15 |
| 7 | 19 | 20 |
| 8 | 22 | 20 |
| 9 | 25 | 25 |
| 10 | 28 | 25 |
| 11 | 31 | 30 |
| 12 | 34 | 30 |
| 13 | 37 | 35 |
| 14 | 41 | 35 |

హైదరాబాద్ సిటిరూట్సుకు మార్చబడిన ధరల పట్టికలు బర్కత్‌పుర, అసెంబ్లీ బిల్డింగ్స్, నాంపల్లి, లిబర్టీ టాకీస్ సికింద్రాబాద్ స్టేషన్, రాణిగంజ్. అఫ్‌జల్‌గంజులో గల పంక్చుయాలిటీ బూత్స్ వద్ద అమ్మకమునకు గలవు. సిటిడిపో మరియు సికింద్రాబాద్ డిపోలలోని చీఫ్ ఇన్‌స్పెక్టర్స్ వద్ద కూడా లభించును.

ధర 0-15 న. పైసలు

CP/ APSRTC-8.



## రెస్టోరెంట్ టెండర్ నోటీసు

హైదరాబాదు జులాజికల్ పార్కులో రెస్టోరెంట్ నడుపుటకై సీలువేయబడిన టెండర్లు అనుమతిపొందిన ఫారములో 14-8-1964 సాయంత్రము 3 గంటల వరకు ఆహ్వానింపబడినవి. దీని శాలపరిమితి 15-8-1964 నుండి 14-8-1965 వరకు వుండును. టెండరుఫారములు పై ఆఫీసులో పనిగంటల సమయములో దొరుకును.

ఈ క్రిందసంతకముచేసిన ఆఫీసరుచేత 14-8-1964 తేదిన సాయంత్రము 4 గంటలకు పై ఆఫీసులో టెండర్లు తెరువబడును. టెండర్లు పంపినవారు కాని లేక అనుమతి పత్రము పొందిన ప్రతినిధులు కాని హాజరుకావచ్చును.

వేలమునకు పాల్గొనువారు ధరావత్తు రూ॥ 100/- వేలము పాడించు ఆఫీసరు వద్ద టెండర్లతో జమచేయవలయును. ఇందులో అవజయము పొందిన టెండరుదారులకు ధరావతు వాపసుచేయబడును. జయము పొందిన టెండరుదారుల ధరావత్తు టెండర్ల డబ్బు చెల్లింపు క్రింద జమచేయబడును.

వేలమునకు సంబంధించిన ఇతర విషయములన్నీ పై ఆఫీసులో పనిగంటల సమయములో తెలుసుకోవచ్చును.

(సం.) ఎక్స్ అఫీషియో డైరెక్టర్,
హైదరాబాదు జులాజికల్ పార్కు,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.



# సేవింగ్స్ బ్యాంక్ ఖాతా మొదలుపెట్టండి

# నేషనల్ అండ్ గ్రిండ్లేస్

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతా ప్రారంభించడం అతి తేలిక. ఇందుకు అయిదే అయిదు రూపాయలు చాలు. దీనికి సాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీ లభిస్తుంది.

నేడే మీకు సమీపంలోగల స్థానిక బ్రాంచికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకోండి. మీ బ్యాంకింగ్ సమస్యలు ఎలాంటివి అయినా సమర్థవంతంగా, సాదరంగా మీ సమస్యలు పరిష్కరించేవారు మీకు స్వాగతమిస్తారు.

## నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది • మెంబర్స్ బాధ్యత పరిమితం

హైదరాబాద్‌లో బ్రాంచి: అబిడ్ రోడ్


Edited Printed and Published by N.Narotham Reddy M A. for the Golkonda Publications Ltd Golkondal Printing Press Hyderabad A.P.